teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 348 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 21 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## 1వ తరగతి కనీస వయసుపై స్పందించిన తెలంగాణ హైకోర్ట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ

ఆరేళ్లు ఉండాలనే ఉత్తర్వులపై వివరణ కోరిన కోర్ట్

వివరాలు 2 లో..

# మండుతున్న ఎండలు



## పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో బెంబేలెత్తుతున్న ప్రజలు


ఏప్రిల్ 22 నుంచి విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తూ నిర్ణయం

వాతావరణ శాఖ ఏప్రిల్ 20 నుండి 15 జిల్లాలకు హీట్ వేవ్ అలర్ట్ జారీ

వేసవి కాలం కావడంతో దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విపరీతంగా వేడి గాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఇలాంటి సమయంలో విద్యార్థులు బయట తిరిగితే ప్రమాదమని భావించిన పలు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నాయి. జారండ్ కూడా ఏప్రిల్ 22 నుంచి విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): తదుపరి నోటీసు వచ్చాక పాఠశాల సమయాల్లో మార్పులు చేస్తామని విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం కిండర్ గార్డెన్ నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 7 నుంచి 11.30 వరకు తరగతులు





## కొత్త రేషన్ కార్డు విషయంపై మంత్రి పొన్నం కీలన ప్రకటన

### కోడ్ ముగిసాక కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభిస్తాం

హైదరాబాద్, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): గత ఏడాది చివరల్లో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పలు కీలయ నిర్ణయాలు

మిగతా 2 లో

# ఏయే పథకానికి ఎంత నిధులు

- 120 రోజుల్లో చేసిన ఖర్చు వెల్లడించిన కాంగ్రెస్ సర్కార్
- డిసెంబర్ నుంచి ఏప్రిల్ 15 వరకు రిపోర్ట్ విడుదల
- గత ప్రభుత్వ అప్పులకు కిస్తీలు, వడ్డీలకే ఎక్కువ మొత్తం ఖర్చు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ నుంచి ఏప్రిల్ 15 వరకు ముఖ్యమైన స్కీమ్స్, శాలరీలు, అప్పుల కిస్తీలకు రూ.66,507 కోట్లు ఖర్చు చేసింది. గత ప్రభుత్వం మొదలుపెట్టిన పథకాలు అయినప్పటికీ దేనినీ పెండింగ్‌లో పెట్టలేదు. ఏయే పథకానికి ఎంత నిధులు విడుదల చేసిందో తెలిపే రిపోర్ట్‌ను సర్కారు తాజాగా, విడుదల చేసింది.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్):ఒకటో తేదీనే ఉద్యోగాలకు జీతాలు అందించడంతోపాటు చేయూత కింద ఆసరా పెన్షన్లు, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ ఉచిత ప్రయాణం, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతుబీమా, రైతు భరోసా అమలుకు నిధులు ఇచ్చింది. డైట్, మిడ్ డే మీల్స్ బిల్స్‌తో పాటు, హెూంగార్డులు, అంగన్‌వాడీలకు శాలరీలు చెల్లించింది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు కిస్తీలు, వడ్డీలతో పాటు శాలరీలకే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసింది. ప్రతినెలా యావరేజ్‌గా రూ.16 వేల కోట్లపైనే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టింది. గ్యారంటీలకు పూర్తి స్థాయిలో మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా ఆర్టీసీకి మూడు నెలల్లో రూ.1,125 కోట్లు రిలీజ్ చేసింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం గృహజ్యోతి

మిగతా 2 లో




## తొలిసారిగా తెలంగాణలో పదో తరగతి మెమోలపై పెన్

- పెర్మనెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ముద్రించే దిశగా విద్యాశాఖ
- వారంలో పదో తరగతి ఫలితాలు విడుదలకు అవకాశం
- ఇప్పటికే స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియ పూర్తి
- రెండుసార్లు పరిశీలించిన తర్వాతే ఫలితాల విడుదల

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పదో తరగతి ఫలితాలు ఈ వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు త్వరలోనే ఫలితాలను వెల్లడించేందుకు ఏర్పాట్లు

మిగతా 2 లో



## సీఎం రేవంత్ రెడ్డిపై డీకే అరుణ ఫైర్

- నా బాగోతంపై చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమా అంటూ సవాల్
- ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయకుంటే పదవికి రాజీనామా చేస్తారా
- ఎన్నికల తర్వాత 15 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారా

.. వివరాలు 2లో


## ఇంటర్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఫిక్స్

- ఈసీ అనుమతి రాగానే ఫలితాలు విడుదలకు రంగం సిద్ధం
- ఏప్రిల్ 22న ముహూర్తం ఫిక్స్ అయినట్లు శాఖ నుండి సమాచారం



హైదరాబాద్, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఇంటర్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లుగా విద్యాశాఖ నుండి సమాచారం. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరీక్షా పత్రాల మూల్యాంకనం పూర్తి కావడంతో రిజల్ట్స్ అనౌన్స్ చేయడానికి అంతా సిద్ధం చేస్తున్నారట. ఎన్నికల సంఘం అనుమతి రాగానే ఏప్రిల్ 22వ తేదీన ఫలితాలు

మిగతా 2 లో



## పీహెచ్‌డీ స్కాలర్ విద్యార్థిపై విద్యావ్యవస్థ వేటు

- రెండేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు టీఐఎస్ఎస్ ప్రకటన
- ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారంటు విద్యార్థి సంఘాలు ఆరోపనలు
- విద్యా విధానానికి నిరసనగా విద్యార్థి సంఘాలు పార్లమెంట్ మార్చ్

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ ఒక దళిత పీహెచ్‌డీ స్కాలర్ విద్యార్థిపై విద్యావ్యవస్థ వేటు వేసింది. ఏకంగా రెండేళ్ల పాటు అన్ని క్యాంపస్‌ల నుంచి

మిగతా 2 లో



## తెలంగాణలో పర్యటించనున్న బీజేపీ అగ్రనాయకత్వం

- ఏప్రిల్ 27న హైదరాబాద్‌కు రానున్న నరేంద్ర మోదీ
- మోదీ పర్యటన తరువాత అమిత్ షా పర్యటన

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల్లో రెండంకెల సీట్లు సాధించడమే ధ్యేయంగా బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణలో పర్యటించనుంది. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని స్పీడప్ చేసిన బీజేపీ నామినేషన్లు ముగిసిన వెంటనే మరింత వేగం పెంచనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 27న హైదరాబాద్‌కు

మిగతా 2 లో

## మండుతున్న ఎండలు
### మొదటి పేజీ తరువాయి

నిర్వహిస్తున్నారు. 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం వరకు క్లాసులు కొనసాగుతున్నాయి. భారత వాతావరణ శాఖ ఏప్రిల్ 20 నుంచి 22 వరకు 15 జిల్లాలకు హీట్ వేవ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని హెచ్చరించింది. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని బహరగోరలో శనివారం అత్యధికంగా 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇతర జిల్లాల్లో 42.4 నుంచి 45.4 డిగ్రీల సెల్సియస్ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజధాని రాంచీలో 39.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాంచీ వాతావరణ కేంద్రం అనేక జిల్లాలు హీట్ వేవ్‌తో ప్రభావితమయ్యే అవకాశం ఉందని గుర్తించింది. రాబోయే రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం చాలా తక్కువ. ఆ తర్వాత జార్ండ్‌లోని దక్షిణ, మధ్య ప్రాంతాల్లో రెండు-మూడు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గవచ్చు" అని రాంచీ వాతావరణ కేంద్రం ఇన్‌ఛార్జ్ అభిషేక్ ఆనంద్ తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకి రావద్దని, తరచూ శీతల పానీయాలు తాగాలని, లేత రంగు, వదులుగా ఉండే కాటన్ బట్టలు ధరించాలని, టోపీ, గొడుగును వాడాలని సూచించారు.

## ఏయే పథకానికి ఎంత నిధులు
### మొదటి పేజీ తరువాయి

స్కీమ్‌కు రూ.200 కోట్లు విడుదల చేసింది. రాజీవ్ ఆర్యోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచింది. దానికి అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య శ్రీ బకాయిలు రూ. 189 కోట్లు, రూ.500కే గ్యాస్ సిలిండర్ కోసం రూ. 80 కోట్లు ఇచ్చింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఇచ్చే నిధులు గతంలో ఏడాదికి ఒకసారి లేదంటే బకాయిలు పెట్టే పరిస్థితులు ఉండేవి. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వ్యవసాయ కరెంట్‌కు ఈ నాలుగు నెలల్లోనే రూ. 3,924 కోట్లు ఇచ్చింది. రేషన్ బియ్యం సబ్సిడీ రూ.1,147 కోట్లు ఇవ్వగా మిడ్ డే మీల్స్‌కు రూ.52 కోట్లు, డైట్ బిల్లులకు రూ.418 కోట్లు ఇచ్చింది. ఇక ఆసరా పెన్షన్ల విషయంలోనూ చేయూత కింద రూ.3,840 కోట్లు విడుదల చేసింది. డ్వాక్రా వడ్డీలేని రుణాల పథకానికి రూ.267 కోట్లు రిలీజ్ చేసింది.

#### రైతు భరోసా 93 శాతం పూర్తి

యాసంగి రైతుభరోసా (రైతుబంధు) కింద 93% మంది రైతులకు ఎకరాకు5 వేల చొప్పున వారి ఖాతాల్లో సర్కారు జమచేసింది. ఇందుకు గాను రూ.5,575 కోట్లు ఇచ్చింది. ఇంకో రూ.1,500 కోట్ల మేర నిధులు అవసరం ఉండగా వారం, పదిరోజుల్లో విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నది. అదే సమయంలో రైతుబీమాకు గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ.734 కోట్లు రిలీజ్ చేసింది. మొత్తం ఖర్చు చేసిన దాంట్లో శాలరీలు, ఇంట్రెస్ట్ పేమెంట్స్‌కే ఎక్కువ మె-ుత్తంలో ఉన్నాయి. 4 నెలల్లో శాలరీలకు రూ.22,328 కోట్లు, కిస్తీలు, వడ్డీలకు రూ.26,374 కోట్లు ఇచ్చింది.

## కొత్త రేషన్ కార్డు విషయంపై మంత్రి పొన్నం కీలన ప్రకటన
### మొదటి పేజీ తరువాయి

తీసుకుంటున్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగమైన మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. త్వరలో ఇతర పథకాలు కూడా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలన కార్యక్రమంలో ఎన్నో దరఖాస్తులు వచ్చాయి. తాజాగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డు విషయంపై మంత్రి కీలన ప్రకటన చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే ప్రస్తుతం తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల హడావుడి నడుస్తుంది. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా పద్నాలు సీట్లు గెలవాలని అధికార పార్టీ కాంగ్రెస్ గట్టి పట్టుమీదే ఉంది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటి తమ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది బీఆర్ఎస్. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం కొండంత ఎదురు చూపు చూస్తున్నారు ప్రజలు. ఈ క్రమంలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి కీలక ప్రకటన చేశారు పొన్నం ప్రభాకర్. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను పొందడానికి తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో జనం దృష్టంతా కొత్త రేషన్ కార్డులపైనే ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నూతన రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తాం. సీఎం రేవత్ రెడ్డి కూడా కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలను సిద్ధం చేయాలని అధికారును ఆదేశించారు అని ఆయన అన్నారు. రాష్ట్రంలో గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిన వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందేందుకు గాను ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ప్రజా పాలనలో దాదాపు 20 లక్షల మంది వరకు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.%రి

## సీఎం రేవంత్ రెడ్డిపై డీకే అరుణ ఫైర్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో పర్యటించారని మహిళా అన్న ఇంగితలేకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లు ముప్పేటదాడి చేస్తున్నారని సోయిలేకుండా రాక్షసులు రాబంధువులలాగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఏది మాట్లాడినా కేసీఆర్ లాగా అరుణమ్మ ఊరుకుంటుంది అని అనుకుంటువ్నానా. ఓటుకు నోటుకు కేసులో జైలుకు పోయిన చరిత్ర నీది. నా బాగోతంపై చర్చించేందుకు నేను సిద్ధం మీరు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. పదేళ్లకిందటి రేవంత్ రెడ్డిగా వ్యవహరిస్తే ముఖ్యమంత్రి పదవికే అవమానమన్నారు. సేవ అంటే సీఎంకు అర్థం తెలుసా అని ప్రశ్నించారు. మహిళను అవమానం చేసేలా మాట్లాడుతున్నారు. నన్ను పండపెట్టితొక్కుతారా రండి చూద్దాం అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఓడిపోతుందనే భయంతో సీఎం మహబూబ్‌నగర్‌లో నామినేషన్ కోసం వచ్చారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల రూపాయలు ఉచితంగా ఎంతమందికి ఇచ్చారో జాబిత విడుదల చేయాలని అందులో ఆయుష్మాన్ భారత్ నిధులెన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. మొదట ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయకుంటే సీఎం తన పగవికి రాజీనామా చేస్తారా అంటూ ఛాలెంజ్ విసిరారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 15 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రమాణం చేస్తారా అని అడిగారు. సీఎం ప్రతిసారి కాంగ్రెస్‌ను ఓడించేందుకు కుట్రచేస్తున్నారని మొసలి కన్నీరుకారుస్తున్నారని విమర్శించారు. ఇకనైనా సీఎం తన స్థాయికి తగినట్టుగా మాట్లాడం నేర్చుకోవాలని డీకే అరుణ హితవుపలికారు.

## ఇంటర్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఫిక్స్
### మొదటి పేజీ తరువాయి

విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది తెలంగాణ ఇంటర్ పరీక్షలకు మొత్తం 9 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 4,78,527 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఉండగా 4 లక్షలకుపైగా సెకండ్ ఇయర్ విద్యార్థులు ఉన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చ్ 19 వరకు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 10వ తేదీన పరీక్షా పత్రాల మూల్యాంకనం జరిగింది. అయితే ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎలక్షన్ కమీషన్ అనుమతి కోసం ఎదురు చూస్తోంది ఇంటర్ బోర్డు. ఈ రోజు ఎలక్షన్ కమీషన్ నుంచి అనుమతి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 22వ తేదీన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల చేయడానికి రెడీ అయిందట తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు. కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరిగింది. పరీక్షలు రాసిన విద్యార్థులంతా ఫలితాల కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. అక్కడ ఫస్టియర్ లో 67 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా సెకండియర్‌లో 78శాతం ఉత్తీర్ణత సాధించారు.

## తెలంగాణలో పర్యటించనున్న బీజేపీ అగ్రనాయకత్వం
### మొదటి పేజీ తరువాయి

రానున్నారు. ఆయన తన పర్యటనలో ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలపై బీజేపీ నేతలతో చర్చించనున్నారు. హైటెక్ సిటీ నోవాటెల్‌లో ఐటీ నిపుణులతో మోదీ భేటీ కానున్నారు. అక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచడమే ధ్యేయంగా వారితో చర్చించనున్నారు. మోదీ పర్యటన తరువాత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం రాష్ట్రానికి రానున్నారు. ఆయన బీజేపీ కీలక నేతలకు ఎన్నికల వ్యూహాలపై చర్చించి, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ లోపే బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సైతం రాష్ట్రంలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది.

# "అమ్మ" ఆకలి తీర్చిన ఆర్థిక అక్షరాస్యత కేంద్రం

### వృద్ధురాలిని అక్కున చేర్చుకున్న "పరకాల" సిఎఫ్ఎల్
### మానవత్వాన్ని చాటిన మారపెల్లి క్రాంతి కుమార్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్
### సిబ్బంది కాలక్షేపానికి చిరునవ్వుతో బయలుదేరిన అమ్మ

పరకాల, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం నిర్వహించడం జరుగుతుంది. శనివారం పరకాల కేంద్రంలో క్రాంతి కుమార్ కౌన్సిలర్ విధినిర్వహణలో భాగంగా రోజువారి కార్యకలాపాలలో ఉండగా ఎర్రటి ఎండలో దిక్కు తోచని స్థితిలో, బేజారుగా కార్యాలయ సమీపంలో ఓ వృద్ధురాలు కనిపించగా మానవతా దృక్పథంతో చేరదీశి ఆప్యాయంగా ఆదరించారు క్రాంతికుమార్. ఆకలితో ఉన్నట్లుగా గ్రహించిన క్రాంతికుమార్ సొంత డబ్బులతో అమ్మ ఆకలిని, దాహన్ని తీర్చి, ఆవిడకి జాగ్రత్తలు చెప్పి సాగనంపడంతో మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాక తన ఆరోగ్య పరిస్తితి, మరియు కుటుంబ పరిస్తితి గురించి తెలుసుకొని ఆ అమ్మకు ధైర్యం చెప్పి సహృదయాన్ని చాటుకున్నారు క్రాంతికుమార్. ఈ సందర్భంలో అక్కడే ఉన్న సహా సిబ్బంది కౌన్సిలర్స్ ఎం విజయ్ కుమార్, పి ప్రసాద్, మరియు రేగొండ కౌన్సిలర్ రమేష్ లు వృద్ధురాలుతో కాస్త కాలక్షేపం చేయడం అమ్మకు ధైర్యాన్ని ఇచ్చినట్లు ఆమె చిరునవ్వుతో బయలుదేరారు.



## తొలిసారిగా తెలంగాణలో పదో తరగతి మెమోలపై పెన్
### మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారు. మూల్యాంకనం పూర్తి కావటంతో మార్కుల క్రోడీకరణ కొనసాగింపుతో పాటు పలు సాంకేతికపరమైన అంశాలను పరిశీలిస్తున్నారు. ఒకటికి రెండుసార్లు అన్నింటిని పరిశీలించిన తర్వాతే ఫలితాలను విడుదల చేయనున్నారు. కీలకమైన స్పాట్ మ-ుగియటంతో ఈ వారం రోజుల్లో ఫలితాలు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

#### మెమోలపై పెన్ నెంబర్..

తొలిసారిగా తెలంగాణలో పదో తరగతి మెమోలపై పెన్ (పెర్మనెంట్ ఎడ్యుకేషన్ నెంబర్) ను ముద్రించే దిశగా విద్యాశాఖ అడుగులు వేస్తోంది. ఓటీఆర్ తరహాలో టెన్త్ విద్యార్థులకు పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ ను అమలు చేయనుంది. ఈ ఏడాది నుంచే ఈ విధానాన్ని అమలు చేయనుంది. ఫలితంగా పదో తరగతి మెమోలపై 11 అంకెలతో కూడిన పెన్ నంబర్‌ను ముద్రించనుంది. పెన్ నెంబర్ సెక్యూరిటీ ఫీచర్లతో కూడినదిగా ఉంటుంది. విద్యార్థికి సంబంధించిన సమాచారంతో పాటు పదో తరగతి ఉత్తీర్ణత వివరాలు ఉంటాయి. ఫలితంగా నకిలీ సర్టిఫికెట్లకు చెక్ పడనుంది. పెన్ నెంబర్ ఆధారంగా ఒరిజినల్ సర్టిఫికెట్లనుగా సింపుల్ గా గుర్తించే అవకాశం ఉంటుంది. నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ అనేది భారతదేశంలోని విద్యార్థులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్యగా కేటాయిస్తున్నారు. పెన్ అనేది ఒకటో తరగతి అడ్మిషన్ సమయంలో ప్రతి విద్యార్థికి కేటాయించిన ఒక విశిష్ట సంఖ్య. ఆ సంఖ్య వారి చదువు పూర్తయ్యేంత వరకు కొనసాగుతుంది. విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం యూడిఐఎస్ఇ పోర్టల్ ద్వారా విద్యార్థులందరికీ దీన్ని అందిస్తోంది. ఈ పెన్ ప్రారంభ సంవత్సరంలోనే ఇవ్వబడుతుంది మరియు జీవితాంతం చెల్లుబాటు అవుతుంది. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు యూనిక్ ఐడీ తరహాలో నంబర్‌ను కేటాయిస్తారు. ఈ నంబర్ ద్వారా విద్యార్థి ఎక్కడ చదివారో ఉన్నత చదువులు తర్వాత ఏ స్థాయిలో ఉన్నారనేది సింపుల్ గా తెలుసుకునే వీలు ఉంటుంది.


## కవితను విడిపించడానికి మోదీతో కేసీఆర్ బేరసారాలు
### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపణలు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): జైల్లో ఉన్న కవితను విడిపించుకోవడానికి ప్రధాని మోదీ దగ్గర కేసీఆర్ బేరసారాలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ ను బలి పశువు చేయడానికి కేసీఆర్ సిద్ధం అయ్యారన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మీడియాతో పొన్నం మాట్లాడారు. కార్యకర్తలు కష్టపడితే కరీంనగర్ ఎంపీ సీటును కైవసం అవుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఓర్వలేకపోతున్నాయని అన్నారు మంత్రి పొన్నం. ముంపు గ్రామాల సమస్యలపై కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ధర్నా చేసిన కేసీఆర్ పదేళ్లు సీఎంగా అవకాశం ఇస్తే ఎందుకు పరిష్కారం చేయలేదని పొన్నం ప్రశ్నించారు. సిరిసిల్లకు రావల్సిన టెక్స్ టైల్ పార్క్ ను వినోద్ కుమార్ వరంగల్ కి తీసుకెళ్ళారన్నారు. బండి సంజయ్ హిందువుల పేరు మీద ఓట్ల రాజకీయం చేసేది తప్ప ఏమీ లేదన్నారు. ఎమ్మెల్యేగా ఒడిపోయిన సంజయ్ సిగ్గులేకుండా మళ్ళీ ఎంపీగా పోటీ చేస్తున్నాడన్నారు. బండి సంజయ్ మూర్ఖుడని, తల్లిని బిడ్డను రాజకీయం కోసం వాడుకుంటాడని తెలిపారు. హిందువునని చెప్పుకునే బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ నియంతృత్వ వాదని పొన్నం అన్నారు.

## వారం రోజుల్లో కడియం శ్రీహరి బండారం బయటపెడతా

### శ్రీహరి బండారంపై ఎర్రబెల్లి ఆసక్తికర వాఖ్యలు



వరంగల్, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరి పార్టీ విడిచి వెళ్లడంతో బీఆర్ఎస్‌కు పట్టుకున్న దరిద్రం వదిలిందని అన్నారు. వారం రోజుల్లో కడియం శ్రీహరి బండారం మొత్తం బయటపెడతానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర అంతా తనకు తెలుసన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిదే గెలుపని తన సర్వేలు ఎప్పుడు తప్పు కాలేదని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఈ సారి కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ఎర్రబెల్లి జోస్యం చెప్పారు. కాగా, ఇటీవల కూతురితో కలిసి కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. శ్రీహరి కూతురు కావ్యకు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ టికెట్ కేటాయించినప్పటికీ ఆమె పార్టీకి రాజీనామా పోటీ నుండి తప్పుకున్నారు. అనంతరం కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య అధికార కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. దీంతో వరంగల్ ఎంపీ టికెట్‌ను కాంగ్రెస్ కడియం కావ్యకు ఇచ్చింది. పార్టీ టికెట్ ఇచ్చినప్పటికీ పోటీ నుండి తప్పుకుని మోసం చేసిన కడియం శ్రీహరి కూతురు కావ్యను ఎట్టి పరిస్థితుల్లోనైనా ఓడించాలని బీఆర్ఎస్ నేతలు కంకణం కట్టుకున్నారు. ఇక, బీఆర్ఎస్ తరుపున పోటీ నుండి కావ్య తప్పుకోవడంతో డాక్టర్ సుధీర్‌కు గులాబీ బాస్ ఎంపీ టికెట్ ఇచ్చారు.

## 1వ తరగతి కనీస వయసుపై స్పందించిన తెలంగాణ హైకోర్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): ఒకటో తరగతిలో చేరేందుకు కనీస వయసుపై తెలంగాణ హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఒకటో తరగతిలో చేరేందుకు కనీసం ఆరేళ్లు ఉండాలంటూ జారీ అయిన ఉత్తర్వులపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ఒకటో తరగతిలో చేరాలంటే కనీస వయస్సు 6 ఏళ్లు ఉండేలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చర్యలు తీసుకోవాలంటూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ పి.పరీక్షిత్ రెడ్డి వ్యక్తిగత హోదాలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే జస్టిస్, జె అనిల్‌కుమార్లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విద్యావ్యవస్థ పటిష్ఠతకు పునాది దశ కీలకమైనదని జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) ప్రకటిస్తూ 3 నుంచి 8 ఏళ్ల వయస్సులో మూడేళ్ల ప్రీస్కూల్, రెండేళ్ల ప్రైమరీ గ్రేడ్ తరగతులుంటాయని తెలిపింది. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ. కేంద్ర మంత్రిత్వ శాఖ గత ఏడాది ఫిబ్రవరి 9న అన్ని రాష్ట్రాలకు లేఖ రాస్తూ మొదటి తరగతికి కనీస వయస్సు 6 ఏళ్లుగా ఉండాలని నిర్దేశించింది. రెండేళ్లపాటు ప్రీస్కూల్ విద్య భోధనకు డిప్లమో ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కోర్సును రూపొందించడానికి అవకాశాలు ప్రయత్నించాలని సలహా ఇచ్చింది. కేంద్రం జారీ చేసిన ఈ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

## పీహెచ్‌డీ స్కాలర్ విద్యార్థిపై విద్యావ్యవస్థ వేటు
### మొదటి పేజీ తరువాయి

బహిష్కరిస్తున్నట్లు టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రకటించింది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే విద్యార్థి రామదాస్ ప్రిని శివనాదన్‌ను సస్పెండ్ చేసినట్లుగా తెలుస్తోంది. కేంద్రం విధానాలను ప్రశ్నించినందుకే దళిత పీహెచ్‌డీ స్కాలర్ విద్యార్థిని టీఐఎస్ఎస్ సస్పెండ్ చేసిందని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన పార్లమెంటు మార్చ్‌లో రామదాస్ ప్రిని శివనాదన్ పాల్గొని భారతీ-య జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇవ్వడం, కేంద్రం తీరును తీవ్రంగా తప్పుపట్టాడు. దీంతో రామదాస్‌కు మార్చి 7న విద్యాసంస్థ నుంచి షోకాజ్ నోటీసు అందుకున్నాడు. ప్రత్యేకంగా జనవరిలో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఢిల్లీ నిరసనల్లో పాల్గొని రామ్ కే నామ్ డాక్యుమెంటరీని చూడాలని సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చాడు. ఇదే రామదాస్ కొంపముంచింది. ఇది జాతీయ వ్యతిరేక చర్యగా సంస్థ పేర్కొంది. దీంతో స్టూడెంట్‌ను రెండేళ్ల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. రామ్ కే నామ్ డాక్యుమెంటరీ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రూపొందించినట్లు సమాచారం. దీన్ని క్యాంపస్‌లో కూడా ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఇక 2020 జాతీయ విద్యా విధానానికి నిరసనగా విద్యార్థి సంఘాలు పార్లమెంట్ మార్చ్ నిర్వహించాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అయితే దీన్ని క్యాంపస్ సీరియస్‌గా తీసుకుంది. దీంతోనే రామదాస్‌ను రెండేళ్లు సస్పెండ్ చేసింది. ఈ చర్యను విద్యార్థి సంఘాలు తప్పుబడుతున్నాయి. బీజేపీకి మద్దతుగా విద్యాసంస్థలు పని చేస్తున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ప్రస్తుతం రామదాస్ ఎస్ఎఫ్ఐలో కీలక పదవుల్లో ఉన్నాడు. ముంబై, గౌహతి, హైదరాబాద్ మరియు తుల్జాపులోని భారతదేశంలోని అన్ని %ు×ూూ% క్యాంపస్‌లలోకి రామదాస్ ప్రవేశించకుండా నిషేధించింది.

## గ్రూప్ 2 ద్వారా పోస్టులకు భర్తీ డిటెయిల్డ్ రిజర్వేషన్ల డేటా విడుదల
### *హైకోర్టు ఆదేశాలతో సర్కార్ కొత్త రోస్టర్ విడుదల*
### *ప్రకటన విడుదల చేసిన టీఎస్పీఎస్సీ*

హైదరాబాద్, ఏప్రిల్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 2 ద్వారా భర్తీ చేసే పోస్టులకు సంబంధించిన డిటెయిల్డ్ రిజర్వేషన్ల డేటాను టీఎస్ పీఎస్సీ ప్రకటించింది. 2022 డిసెంబర్ లో 783 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. అయితే, అప్పట్లో రిజర్వేషన్ల అంశంపై కోర్టులో కేసు నడుస్తోంది. ఇటీవల హారిజంటల్ రిజర్వేషన్లను అమలు చేయాలని హైకోర్టు ఆదేశాలివ్వడంతో, దానికి అనుగుణంగా సర్కారు కొత్త రోస్టర్ ప్రకటించింది. దీని ప్రకారం డిపార్ట్ మెంట్ల పోస్టులకు సంబంధించిన వేకెన్సీ బ్రేకప్ రిలీజ్ చేసింది. ఆ వివరాలను టీఎస్ పీఎస్సీ వెబ్ సైట్ లో పెట్టింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సవాళ్లుగా మారుతున్న వాతావరణ మార్పులు

వాతావరణ మార్పులతో ఇప్పటికే భూమి అట్టుడుకుతోంది. అకాల వర్షాలు, కరవు పరిస్థితులు అల్లాడిస్తున్నాయి. వాతావరణ మార్పులు ఇప్పుడు భూ ప్రపంచానికి అనేక సవాళ్లను విసురుతున్నాయి. ఇటు భూమి పైన, అటు సముద్రాలపైనా కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ మార్పులు వల్ల వాతావరణంలో వేడిమి పెరిగి ప్రకృతి వైపరీత్యాలు జరిగే ఆస్కారం ఉంది. గ్రీన్హౌస్ వాయువుల వల్ల సమయాభావం లేకుండా కాలక్రమం మారే పరిస్థితి తలెత్తవచ్చు.అటు హిమాలయ పర్వతాలు కూడా కరిగిపోతున్నాయంటే భూతాపం ఎంతగా పెరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. హిమాలయాల కారణంగానే ఇండో గంగాటిక్ ఏర్పడ్డాయి. పంజాబ్, హరియాణా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, వెస్ట్ బెంగాల్, అసోం రాష్ట్రాలు ఈ మైదానాల్లోనే ఉన్నాయి. అయితే...ఇప్పుడీ ప్రాంతాలన్నింటిపైనా వాతావరణ మార్పుల ప్రభావం పడుతోంది.ఐఐటీ కి చెందిన కొందరు సైంటిస్ట్లు ఈ హెచ్చరికలు చేశారు. ఇండస్, గంగా నదీ పరివాహక ప్రాంతాల్లో త్వరలోనే పరిస్థితులు దారుణంగా మారే ప్రమాదముందని చెబుతున్నారు. విపరీతమైన ఉష్ణోగ్రతలు ఇప్పటికే ఇబ్బంది పెడుతున్నాయని, ఇది పోనుపోను అతి పెద్ద సమస్యగా మారుతుందని అంటున్నారు. అనుకోని కరవు, వడగాలులు, ఉన్నట్టుండి భారీ వర్షాలు, విపరీతమైన ఉష్ణోగ్రతలు...ఇలా ఆ ప్రభావాలు కనిపిస్తాయని వాళ్ల అధ్యయనం చెబుతోంది. జనాభా పెరుగుదల, వాతావరణంలోకి కర్బన ఉద్గారాలు భారీ విడుదలవుతుండడం లాంటి పరిణామాలతో ఇది మరింత సంక్లిష్టంగా మారే అవకాశాలున్నాయి. క్రమంగా ఇండస్-గంగా నదీ మైదానాల్లోని ప్రాంతాలన్నీ హాట్స్పాట్లుగా మారొచ్చని హెచ్చరిస్తున్నారు సైంటిస్ట్లు. ఇప్పటికే ని హాట్స్పాట్గా గుర్తించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభాలో ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి సవాళ్లు ఎదురైతే కష్టమే అంటున్నారు. ఈ ప్రాంతాల్లో బియ్యం, గోధుమలు ఎక్కువగా పండుతాయి. వాతావరణ మార్పులు తీవ్రమైతే ఈ పంటల దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదముంది. అయితే...ఈ సమస్యల్ని ఎదుర్కోడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా సైంటిస్ట్లు కొన్ని సూచనలు చేస్తున్నారు. గ్రీన్ హౌస్ ఉద్గారాలు అనేవి సమస్త భూ మండలాన్ని నాశనం చేస్తాయి. ఎందుకంటే ఈ వాయువులు వాతావరణంలో వేడిని పెంచేసి వాతావరణ మార్పులను కారణమవుతున్నాయి. అందుకే ఈ మధ్యకాలంలో సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.ముఖ్యంగా వీటి దెబ్బకు దక్షిణాది రాష్ట్రాల్లో వేడిమి పెరిగి జంతుజీవాలు విలవిలలాడుతున్నాయి. అయితే ఈ వాతావరణంలో విపరీతమైన వేడికి గల కారణాలేంటి? అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో మార్పులు ఎలా ఉంటాయి? ఎల్నినో ప్రభావం ఎంతవరకు ఉండొచ్చు? వ్యవసాయ ఉత్పత్తిపై వాతావరణ మార్పుల ప్రభావం ఏ మేరకు ఉంటాయి? అనే అంశాలపై ప్రముఖ వాతావరణ శాస్త్రవేత్త, ముంబయి ఐఐటీ ప్రొఫెసర్ రఘు మాట్లాడారు. కాలాలకు అనుగుణంగా వాతావరణంలో వేడి పెరగడం సాధారణ ప్రక్రియే. మార్చి, ఏప్రిల్, మే మాసాలలో కొన్నిసార్లు జూన్లో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయి. వర్షాకాలం వాటిని చల్లబరుస్తుంది. కానీ సాధారణ కంటే వర్షాలు తక్కువగా కురిసినప్పుడు మాత్రం వాతావరణం వేడిగా ఉంటుంది. ఎడారి ప్రాంతాలు, వెచ్చటి వాతావరణం ఉండే సముద్రాలు, కొన్నిసార్లు స్థానిక పరిస్థితులతో వాటిల్లే మార్పుల ఫలితంగా అధిక ఉష్ణోగ్రతలకు అవకాశాలు ఉంటాయి. దేశంలో పలుచోట్ల ఇప్పుడు అలాంటి పరిస్థితుల్ని చూస్తున్నాం. 10 సంవత్సరాలకు ఓసారి జరిగే వాతావరణ మార్పులు కొన్నిసార్లు మూడు సంవత్సరాలకే వస్తున్నాయి.అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో మార్పులు ఎలా ఉంటాయి?: గ్రీన్హౌస్ వాయువులు పెరగడం కూడా వాతావరణ మార్పులకు దారితీస్తుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. నీటి ఆవిరి అధికం అవుతుంది. వాతావరణంలో తేమ కూడా పెరుగుతుంది. గాలులు సైతం అధిక ఉష్ణోగ్రతలకు కారణం అవుతాయి. మధ్య తూర్పు దేశాల్లో వాతావరణం వేడిగా ఉంటుంది. దాంతో అరేబియా సముద్రం వెచ్చగా ఉంటుంది. ఆ కారణాలతో మనదేశంలోని చాలా ప్రాంతాల్లో వేడి పెరుగుతోంది. అటవీ ప్రాంతాల్లో చెట్లు నరికివేస్తుండటం కూడా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమే. చెట్లను కాపాడుకోవాలి. పెద్ద సంఖ్యలో మొక్కలను నాటాలిదానివల్లే దేశంలో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిందూ మహాసముద్రంలో ఇది వేడిని పెంచుతుంది. ఎల్ నినోతో వడగాలులకూ అవకాశం ఉంది. ఈ అంశంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలి. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల వంటి వాటిపై యంత్రాంగం ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి. విస్తృత ప్రచారమూ అవసరం. పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీలకు ముందే సమాచారం ఇవ్వాలి.సీజన్ల వారీగా వచ్చే వాతావరణ మార్పులు, వడగాలుల హెచ్చరికల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలి. వాటిని తెలుసుకొని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల హెచ్చరికల సమయంలో వృద్ధులను, పిల్లలను బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు తీవ్ర ఎండల ప్రభావానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. వడగాలుల ప్రభావానికి గురైతే ఆసుపత్రికి సకాలంలో చేర్చడం చాలా ముఖ్యం. అందుకు తగిన ఏర్పాట్లు అవసరం. అధిక వర్షాలు లేదంటే వర్షాభావ పరిస్థితులతో పంటల నష్టం జరుగుతుంది. అయితే వానాకాలంలో కురిసే వర్షం నీటిని నిల్వ చేసుకోవాలి. తద్వారా వర్షాభావ పరిస్థితులు వచ్చినా ఇబ్బంది లేకుండా నీటిని వాడుకోవచ్చని" ప్రొఫెసర్ రఘు ముర్తుగుద్దె చెప్పారు.ఉష్ణోగ్రతలు, కరవులనూ తట్టుకుని నిలబడగలిగే విత్తనాలనే చల్లడం, వరదల్ని తట్టుకునేలా డ్యామ్లు నిర్మించడం, వర్షాకాలంలో ఆ నీటికి పెద్ద ఎత్తున నిల్వ చేసుకోవడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న ఈ సమయంలో ఇలాంటి చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

# బిజెపి, టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అన్యాయం చేసింది

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక





నేరేడుచర్ల, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): ఎంపీ ఎన్నికలు భాగంగా జనరల్ బాడీ సమావేశం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గత పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని డ్యూటీ చేసింది అతి త్వరలో కనుమరుగైపోతుంది, టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటే అని, వచ్చేది కాంగ్రెస్ పార్టీ నే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంక రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల, పట్టణ గ్రామస్థాయి, మరియు తదితరులు కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మండల, మున్సిపాలిటీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన కోదండ రాముడి ప్రతిష్టాపన మహోత్సవాలు

**- దివ్య మంగళ స్వరూపులకు పంచామృతాభిషేకాలు**
**- నేడు దేవతా మూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన**
**- 25వేల మందికి మహా అన్నదానానికి ఏర్పాట్లు**



నేరేడుచర్ల, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న కోదండ రాముడి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఆలయ నిర్మాణ కమిటీ పర్యవేక్షణలో వేద పండితుల సారథ్యం లో అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరుగుతున్నాయి. ఉదయం మండప పూజ, వేద స్వస్తి, మూలమంత్ర హెూమాలు, మహాస్నవనం, మండప పూజలు శాస్త్రోక్తంగా సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. పలువురు దంపతులు పీటలపై కూర్చొని హెూమాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవతా మూర్తులకు, మూల విరాట్ లకు, ధ్వజ స్తంభాలకు తాము వెంట తెచ్చుకున్న ఆవు పాలు, ఆవు నెయ్యి, తేనే తదితర



పంచామృతాలతో సతీ సమేతంగా స్వహస్థాలతో అభిషేకించి పులకించి పోయారు.

**నేడు వైభవంగా దేవతా విగ్రహాలు ధ్వజస్తంభాల ప్రతిష్టాపన**

ప్రతిష్టాపన మహోత్సవాలలో చివరి అంకమైన దేవతా మూర్తుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఆదివారం నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికత తొణికిసలాడేలా నిర్మించిన ఆలయంలో వేద పండితులు నిర్ణయించిన ముహూర్తానికి దేవతామూర్తులను గర్భాలయంలోకి చేర్చి యంత్రస్థాపన అనంతరం ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు.

నేడు 25వేల మంది భక్తులకు మహా అన్నదానం

ప్రతిష్టాపన మహోత్సవాలకు పట్టణ ప్రజలు బంధుమిత్రులు, ఆడపడుచుల తో కలిసి విశేష రీతిలో తరలి రానున్న భక్త జనాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ చలువ పందిళ్ళు వేశారు. ప్రతిష్టాపన మహోత్సవం అనంతరం 25 వేల మందికి ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు విశాలమైన స్థలంలో పెద్ద ఎత్తున స్టాల్స్ అలాగే వాహనాల పార్కింగ్ స్థలాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లక్ష 11 వేల రూపాయలు పట్టివేత



ఆత్మకూర్, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం రోజు ఆత్మకూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఒక బులెరా వాహనంలో ఇద్దరు వ్యక్తులు అనగా మాల్దొడ్డి గ్రామానికి చెందిన రాములు, రంగన్న ఇద్దరి దగ్గర ఒక లక్ష 11 వేల రూపాయలు ఉన్నాయి. వాటికి తగిన ఆధారాలు లేనందున ఆ డబ్బులను ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్షన్ నియమ నిబంధనలు పాటించాలని 50వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తే వాటికి తగిన ఆధారాలు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జయంతి వేడుకలు



నేరేడుచర్ల, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): జన హృదయ నేత, విజనరీ లీడర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు పురస్కరించుకొని నేరేడుచర్ల లో తెలుగుదేశం పార్టీ నాయకులు, చంద్రబాబు అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పాల్వాయి రమేష్ ఆధ్వర్యంలో, కాకతీయ కమ్మ సంఘం నేరేడుచర్ల సలహాదారు రావులపల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ సుంకర క్రాంత్ కుమార్ లు మాట్లాడుతూ 75 సంవత్సరాల వయసులో నవ యువకుడిలా తెలుగుజాతికి ఏదో చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న భావితరాలకు తన ముందుచూపుతో భవిష్యత్తు అందించి తెలుగు జాతి ఖ్యాతిని పెంపొందించే ప్రయత్నం చేస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోనుగోటి జంగారావు, కుంకు శ్రీనివాస్, నిమ్మగడ్డ సుబ్బారావు, దుర్గారావు, చిట్టిబాబు, అరబండి కిరణ్, యారవ సురేష్, పాతూరు శీను, తిరుపతయ్య, రవి, గురవయ్య, న్యాయవాది సుంకర ప్రదీప్తి, అన్నపూర్ణ, తిరుపతమ్మ,, కౌన్సిలర్ నాగవేణి, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, అనిత, స్వర్ణలత, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం




మక్తల్ ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల కేంద్రంలో శనివారం రోజు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబ్నగర్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బలపరిచిన మన్నే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో మరోసారి ఆశీర్వదించి గెలుపుకు కృషి చేయాలని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారంలో భక్తిశ్రద్ధలతో మారు బొడ్రాయి, దుర్గమ్మ పండగ మహోత్సవ వేడుకలు



రాజాపేట, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): మండలం కుర్రారం గ్రామంలో శనివారం భక్తిశ్రద్ధలతో మారు బొడ్రాయి, దుర్గమ్మ పండుగ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురోహితులు ఉదయం నుండి మొదలుకొని పూజా కార్యక్రమం, అభిషేకం, హెూమం, బొడ్రాయికి జలాభిషేకం, బోనం సమర్పణ నిర్వహించారు. అనంతరం మహిళలు బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. భక్తులకు పురోహితులు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం మహిళలు పోచమ్మ బోనాలు, దుర్గమ్మ బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# తాను చనిపోతూ అవయవ దానం



ఆలేరు, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మెరుగు అంజయ్య శనివారం బ్రెయిన్ డెడ్ తో చనిపోయాడు. అతని కుటుంబ సభ్యుల కోరిక మేరకు "జీవన్ దాన్" కింద అవయవ దానానికి అంగీకరించారు. అంజయ్య అంత్రక్రియ లు స్వగ్రామమైన వలిగొండ మండలం, కంచనపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై పలువురు వారి కుటుంబ సభ్యులను అభినందించారు.

# బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించండి



పెబ్బేరు, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ కు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయడం జరిగిందని, అలాగే గుమ్మడం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పనులు చూసి మళ్లీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భరత్ ప్రసాద్ ని గెలిపించాలని కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు రూలర్ మండల బిజెపి అధ్యక్షుడు నేతుల నారాయణ, బిజెపి వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, మండల ఉపాధ్యక్షులు ప్రకాష్ శెట్టి, బిజెపి బుత్ అధ్యక్షుడు సాయికుమార్, ఆనంద చారి, ప్రవీణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ను అప్రమత్తంగా తరలించాలి

కరీంనగర్ ఏప్రిల్ 20: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ల పరిశీలన ఫస్ట్ రాండమైజేషన్లో భాగంగా కేటాయించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఆయా నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూమ్ లకు అధికారులు అప్రమత్తంగా తరలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కరీంనగర్ లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల తరలింపు ప్రక్రియను పరిశీలించారు.

ఆయా రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పకడ్బందీగా వెరిఫై చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. తగిన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని తెలిపారు. పలు వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, ఆయా రాజకీయ పార్టీల నేతలు సత్యనేని శ్రీనివాస్, మడుపు మోహన్, కళ్యాడపు ఆగయ్య, బర్కత్ అలీ, మిల్కూరీ వాసుదేవ రెడ్డి, తహసీల్దార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ ను గ్యారంటీగా గెలిపిస్తాయి

**- కాంగ్రెస్తోనే పేదల కుటుంబాల్లో వెలుగులు**
**- శ్రీ అభయాంజనేయస్వామికి 108కొబ్బరికాయలు కొట్టి... ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**
**- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్యాదవ్**



జవహర్నగర్, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ గ్యారంటీగా గెలిపిస్తాయాని, ఇందిరమ్మ రాజ్యంలో పేదల కుటుంబాల్లో వెలుగులు విరజిమ్ముతాయని, మల్కాజిగిరి గడ్డాలో మూడు రంగుల జెండానే ఎగుతాదని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్యాదవ్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్రెడ్డి గెలవాలని కోరుతూ జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కార్పొరేషన్లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేషా యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాల పార్టీలు బిత్తరపోతున్నాయని, కాంగ్రెస్ గెలుపును ఎవ్వరు ఆపలేరని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి పాలనలో ప్రగతే లక్ష్యంగా ముందుకుసాగుతూ ప్రజాపాలనను అందజేస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్రెడ్డి గెలుపు సునాయాసమేనని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా మారిందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ఇంటింటా తిరుగుతూ ప్రచారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు నిహారికగౌడ్, మెట్టు ఆశాకుమారి, ప్రేమల శ్రీనివాస్, శ్రీకాంత్, సాయి, వేణు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సదానంద్, రాజుయాదవ్, యూత్ అధ్యక్షుడు వినయ్కుమార్, మెట్టు వెంకన్న, ప్రణీత్, మనోధర్రెడ్డి, అనంతలక్ష్మి, వెంకటేశ్వర్లు, యాదగిరి యాదవ్, మిట్టు, శ్రీకాంత్, మహిళ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అభయాంజనేయస్వామికి 108 కొబ్బరికాయలు కొట్టిన అనంతరం పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్రెడ్డి గెలుపు కొరకై ఎన్నికల ప్రచారం ప్రారంభించిన తోటకూర వజ్రేష్యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డి, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పంటల పరిశీలన

**- బాధితుల పరామర్శ**
**- రైతులను ఆదుకోవాలని అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి డిమాండ్**



రాజాపేట, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలో శుక్రవారం సాయంత్రం వడగండ్ల బీభత్సం రైతులను తీవ్ర నష్టానికి గురి చేస్తూ ఇబ్బందుల పాలు చేయగా శనివారం భారతీయ కిసాన్ మోర్ఛ ఆధ్వర్యంలో పంటల పరిశీలన చేసి రైతులను పరామర్శించారు. జాల గ్రామంలో వడగండ్ల వర్షాలకు భారీ ఈదురు గాలులకు, పంట చేతికందె సమయంలో వడ్లు నేలపాలు కాగా మామిడి తోటలలో కాయలు రాలిపోయాయి. పశువుల షెడ్లు కూలిపోయాయి. వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని రాజపేట మండల భారతీయ జనతా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి డిమాండ్ చేశారు. జాల గ్రామంలో వడగండ్లతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి



ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫక్కీర్ రాజేందర్ రెడ్డి, రాజపేట మండల బీజేపీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు లు పాల్గొని పంట నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా మండల అధికారులు పంట నష్టపోయిన రైతుల వివరాలు నివేదికను వెంటనే ప్రభుత్వానికి పంపాలని జిల్లా, మండల వ్యవసాయ, రెవిన్యూ అధికారులతో ఫోన్ మాట్లాడారు. పశువుల షెడ్లు కూలిపోయిన రైతులకు రెవిన్యూ శాఖ ద్వారా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనను తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, మాజీ అధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి, గుజ్జ రామచంద్రం, గాండ్ల నర్సింగరావు, పారుపల్లి సంజీవ రెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి, రాజాం నగేష్ యాదవ్, బోనాల కర్ణాకర్, కొల శ్రీను, మునిగంటి వెంకటేష్, రంగ నరేష్ , కాకళ్ల నవీన్, గొడుగు గణేష్, దొంతి బాబు తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

**- బిఆర్ఎస్ బిఎస్పీ నుంచి  కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం**
**- ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డికి మద్దతుగా వరుస చేరికలు**





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, కొత్తకోట మండలం పాలెం గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మైబు, మాజీ సర్పంచ్ జె.బాలరాజ్, ఎస్  కిరణ్ కుమార్, లోక రెడ్డి, సి. రాంరెడ్డి, రామచంద్ర రెడ్డి, ఎస్. రాములు తదితర గ్రామ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మదనాపురం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటన్న గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సి.నాగేశ్వర్ రెడ్డి, నరేందర్ గౌడ్, ఎస్.కిషోర్ కుమార్, గౌతమ్ కుమార్, జి.మురళీధర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ నాగిరెడ్డి, వి.నరసింహారెడ్డి, హమాలీ సంఘం అధ్యక్షులు వంగూరు గోపాల్, జె. బాలకొండయ్య, జె.పెద్ద నాగన్న, గుండె నారాయణ, శ్రీనివాసులు, బాలస్వామి, ఎండీ.మౌలా, మెయిన్ దాబా, సంద రామచందర్ మరియు 210 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బిఎస్పీ పార్టీ నుండి దేవర్కద్ర బీఎస్పీ మండల అధ్యక్షులు బిజిలి బాలరాజ్, బిఎస్పి భూత్పూర్ మండల అధ్యక్షులు లింగళ్ల నర్సింహులు, కౌకుంట్ల మండల అధ్యక్షులు స్వాతి సాగర్, సోషల్ మీడియా బిజిలి మహేష్, బుచ్చయ్య, ఉరడి నరేష్, అజయ్, రఘు, డి.బాలరాజ్, రాజు, సురేష్, గణేష్, సుధాకర్, రవి, జి.సాగర్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.

# ఆలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కు భారీ మెజారిటీ అందివ్వాలి

**- ఇన్చార్జి వేణుగోపాల్ యాదవ్**



రాజాపేట, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందివ్వాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నియోజకవర్గ ఇన్చార్జి వేణుగోపాల్ యాదవ్ కోరారు. శనివారం రాజాపేట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా నాయకురాలు ఠాకూర్ విజయ భాయ్ సింగ్, టౌన్ ప్రెసిడెంట్ ఐరన్ నవీన్, బుడిగ పెంటయ్య, రాపోలు లక్ష్మారెడ్డి, శ్రావణ్ కుమార్, ఇంజ నరేష్, నాగిర్తి రాజిరెడ్డి, బొద్దుల నగేష్, రాంజీ నాయక్, విట్టల్ నాయక్, నమిల కేదారి, బూత్కూర్ నరసింహారెడ్డి, పాండవుల బసవరాజు గౌడ్, బూరుగు రమేష్ గౌడ్, బసవయ్య గౌడ్, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల, నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసులు వాహనాల విస్తృత తనిఖీలు

**- తనిఖీలలో 15 లక్షల 40,500/- రూపాయలు స్వాధీనం**






వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా  ఎస్పీ రక్షితమూర్తి ఐపీఎస్ ఆదేశానుసారం వనపర్తి జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాలు పరిస్థితిలు నిర్వహించగా వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4,27,500/-, వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,50,00/-, గోపాల్పేట పోలీస్ స్టేషన్ చెక్పోస్ట్ నందు 3,90,000/-,
పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1,00,000/- , పెద్దమందడి పోలీస్ స్టేషన్, మోజర్ల నేషనల్ హైవే 44 దగ్గర వాహనాల రూ.53000/- , ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1,11,000/-, మదనాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 60,000/-, శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,49,000/-,  అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో 1,00,000/- రూపాయలు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేసినట్లు తెలిపారు. ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం రూ.15,40,500/- రూపాయలు పట్టుబడినట్లు, సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో  కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపారు. లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు  సీజ్ చేస్తామని హెచ్చరించారు.  ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు.




# పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**- ఏప్రిల్ 22 చివరి తేదీ**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో గల శ్రీ కృష్ణదేవరాయ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వచ్చే నెల ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకోవాలని పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష మే 17న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటిగా పేరుగాంచిన వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు. సాంకేతిక విద్య కున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ఉద్యోగ పరంగా ఎంతో ప్రాముఖ్యత గాంచిన పాలిటెక్నిక్ సాంకేతిక విద్య నిరుద్యోగ యువతీ, యువకుల భవిష్యత్తుకు మార్గదర్శనం చూపిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు.

వనపర్తి కెడిఅర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల కోర్సుల వివరాలను



ఆయన వెల్లడిస్తూ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయని ఇందులో చేరడానికి పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అర్హతతో డీఫార్మసీలో కూడా సీట్లు ఉన్నాయని తెలిపారు. మొత్తం ఒక్కొక్క కోర్సులో 60 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నాయని వీటి కోసం ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వచ్చేనెల ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. వంద రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 24 తేదీ వరకు దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని, 300 రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 26 వరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు.

# మేఘన్న అభయ హస్తం

**- అంత్యక్రియలకు ఆర్థిక సహాయం**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, మణిగిల్ల గ్రామంలో నిన్న సాయంత్రం మేకల లక్ష్మమ్మ అనారోగ్య కారణంవల్ల మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రేస్ నాయకులు మేగారెడ్డి, స్థానిక నాయకులు తిరుపతి రెడ్డి ద్వార విషయం తెలుసుకొని, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే తక్షణమే స్పందించి రూ,5000/- సహాయం అందజేశారు. ఇట్టి రూపాయలను కాంగ్రేస్ నాయకులు ఎస్.వెంకటయ్య,  మాజీ సర్పంచ్ మద్దిలేటి, మద్దిరాల నరసింహ రెడ్డి, మండ్ల రాములు, వడ్డే వెంకటేష్, బోడి కృష్ణ, ఎస్.తిరుపతయ్య, బోడి బాలపీర్, ఉప్పరి రాఘవేందర్, మద్దిరాల బాల్ రెడ్డి, గొల్ల చేవ్వ రాములు, తదితరులు కుటుంబ సభ్యులైన మేకల పెంటయ్య కు అందచేశారు.

# 106 మంది ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, ఏప్రిల్ 19: ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే అభియోగాలతో సిద్దిపేటకు చెందిన 106 మంది ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురి కాగా వారికి తెలంగాణ హైకోర్టులో  ఊరట లభించింది. ఈసీ విధించిన సస్పెన్షన్ ను ఉద్యోగులు హైకోర్టులో సవాల్ చేయగా.. అందరినీ తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సమావేశంలో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారనే అభియోగాలతో ఈసీ ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ ఒకే రోజు 106 మందిపై సస్పెన్షన్ వేటు వేయగా.. ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈసీ నిర్ణయంపై స్టే విధించిన హైకోర్టు.. తదుపరి విచారణను జూన్ 18కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 7న సిద్దిపేటలోని రెడ్డి సంక్షేమ భవన్ లో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులతో మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, మరికొందరు నాయకులు సమావేశం నిర్వహించారు. ఇది బహిర్గతం కావడంతో వెంకట్రామిరెడ్డి, రవీందర్ రెడ్డిపై కేసు నమోదైంది. అయితే, ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో.. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సభల్లో పాల్గొనడంపై ఎన్నికల కమిషన్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదులు అందాయి.

# కావలి అశోక్ వివాహానికి హాజరైన బీజేపీ జిల్లా నాయకులు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, మోజర్ల గ్రామంలో, మండల బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు కావలి అశోక్ వివాహ వేడుకలో పాల్గొని జడ్పీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు కె.తిరుపతయ్య(గున్న బాయ్), అయ్యవారి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దరాజు నందకుమార్, చెన్నయ్య, వెంకటేష్, రాజేష్, రాము, విష్ణు, రామ్ నరేష్ యాదవ్(రిపోర్టర్), జె.అనిల్ యాదవ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,



గ్రామస్తులు, వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# ఓటు హక్కు తో పాటు నామినేషన్ ప్రక్రియ లో పాల్గొనాలి

**– కాంటెస్టెంట్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): నేడు వనపర్తి పట్టణం లో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎంపి స్థానాలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఈ ఎంపీ స్థానాల లో యువతీ, యువకులు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో పాటు నామినేషన్ ప్రక్రియ లో పాల్గొన్నాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ పార్టీ లకు కొందరి వ్యక్తులకు సంబందిచినది కాదు ప్రతి ఒక్కరి హక్కుగా భావించాలి. గత ఎమ్మెల్యే ఎన్నికలలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థు ల ఓట్లు ప్రాధాన్యం సాధించాయని చెప్పవచ్చు.

కార్యకర్తలకు విజ్ఞప్తి కార్యకర్తల కాదు మంచి కార్యానికి కర్తలు గా ఉంటారని ఆశిస్తున్నాను. మన చుట్టూ ఉన్న సమస్య లపై మారుతున్న రాజకీయ ప్రమాణలపై విద్యా వంతులు, మేదాలవు, సామాజిక వేతలు ఆలోచించండి రేపటి భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు గా ఉండాలి విద్యా వంతులు మనకు ఎందుకు అనుకుంటే భావితరాల భవిష్యత్ పై ప్రభావం పడుతుందని తెలిపారు.

# ఈదురు గాలుల వడగండ్ల వానతో జాల లో 57 ఎకరాల పంట నష్టం

**– ప్రాథమిక అంచనా నివేదిక సమర్పించిన ఏవో మాధవి బృందం**





రాజాపేట, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, జాల గ్రామ రెవెన్యూ పరిధిలో ఈదురు గాలుల వడగండ్ల వానతో 57 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారిని మాధవి తెలిపారు. శనివారం పంట నష్టం అంచనా వేసేందుకు ఏవో బృందం క్షేత్ర పరిశీలన చేశారు. 30 ఎకరాల వరి, 27 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగిందని ప్రాథమిక సర్వేలో తేలిందని ఏవో చెప్పారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు చెప్పారు.

# తనిఖీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి డబ్బులు వసూలు

**– శ్రీ బాలాజీ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ చిట్యాల వారిపై చర్య తీసుకోవాలి**

**– సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్**

చిట్యాల, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): తనిఖీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న శ్రీ బాలాజీ గ్యాస్ ఏజెన్సీ చిట్యాల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల డిప్యూటీ తహసీల్దారు కి వినతిపత్రం అందజేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సబ్సిడీ గ్యాస్ లు ఇస్తున్నామని చెప్తున్నా ఏజెన్సీ వాళ్ళు మాత్రం రాత్రికి రాత్రి ప్రభుత్వ అధికారులకు తెలవకుండా గుండ్రాంపల్లి గ్రామంలో డప్పు చాటింపు చేసి గ్యాస్ వినియోగదారులు ఆధార్ కార్డు, 230 రూపాయలు చెల్లించి మీ ఇంటికి తనిఖీ చేయడానికి వచ్చిన వారికి ఇవ్వాలని చెప్పడంతో గ్రామంలో వినియోగదారులు చాలామంది శ్రీ బాలాజీ ఏజెన్సీ చిట్యాల కంపెనీ ఏజెంట్లకు డబ్బులు



చెల్లించారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి శ్రీ బాలాజీ ఏజెన్సీ చిట్యాల వారిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం) పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలిపోయిన బుడ్డ పొట్టు

**– ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు మల్లన్న ఆవేదన**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): శుక్రవారం, రాత్రి 10 గంటలకు వెలటూర్ సబ్ స్టేషన్(చిన్న తోట) దగ్గర ఉన్న, ఆరు ఎకరాలకు సంబంధించిన బుడ్డ పొట్టు, గొర్రెల మేత కోసం వేరే గ్రామం నుంచి రూ.50.000/- తీసుకొచ్చి, పొలంలో పెట్టగా, రాత్రి అనుమానాస్పద కింద కాలి బూడిద అయిన్ది. ఈ ఘటనపై బాధితులు చింతల నాగన్న, పోస్టుమల్లన్న స్పందిస్తూ, ఎండాకాలంలో గొర్రెల మేత కోసం చాలా దూరం నుంచి రూ.50.000 ఖర్చుపెట్టి తీసుకువచ్చి ఇక్కడ పెట్టడం జరిగిందని, ప్రమాదం ఎలా జరిగిందో తెలియదని, చాలాసేపు కష్టపడి తర్వాత మంటలను అదుపులోకి తీసుకొచ్చామని, పెట్టిన బుడ్డ పొట్టు మొత్తం ఖాళీ బూడిదైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం



స్పందించి, నాకు న్యాయం చేయాలని ఆరోపించారు.

# ప్రమాదవశాత్తు టీ పాయింట్ దగ్ధం

టేక్మాల్, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): ప్రమాదవశాత్తు చాయ్ దునియా టీ పాయింట్ దగ్ధమైన సంఘటన మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, బోడ్మట్ పల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఆర్ఐ సాయి శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం 161 జాతీయ రహదారి పక్కన బోడ్మట్ పల్లి గ్రామానికి చెందిన మంగలి కన్నబాబు చాయి దునియా టీ పాయింట్





పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. గ్యాస్ లీకై మంటలు అంటుకోవడంతో టి పాయింట్ పూర్తిగా దగ్ధం కావడంతో ఆరు లక్షలు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. గ్రామానికి చెందిన తలారి నర్సింలు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా స్వల్ప గాయాలు కావడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అక్రమంగా తరలిస్తున్న హాస్టల్ కిరాణా వస్తువులు

**– పట్టుకున్న సీఆర్పీఎఫ్ నాయకులు**

**– అధికారుల సమక్షంలోనే సిబ్బంది తరలింపు నిర్వహాకం**

**– తిరిగి హాస్టల్ లోకి కిరాణా వస్తువులను చేర్చిన నాయకులు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20(తీన్మార్ న్యూస్): భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో పుడ్ పాయిజన్ జరిగి ఓ విద్యార్థి మరణించిన సంఘటన పై పూర్తి విచారణ జరగక ముందే సిబ్బంది హాస్టల్ నుండి మిగిలి ఉన్న కిరాణా వస్తువులను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు ఆటోను అడ్డగించి నిలిపివేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. హాస్టల్ లో కలుషిత ఆహారం తీసుకొని కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురై, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సి.ఎచ్ ప్రశాంత్ మృతి చెందిన విషయం తెలిసిందే. కానీ పుడ్ పాయిజన్ కు కారణమైన కిరాణా వస్తువులను ఆటో నెంబర్ టిఎస్27టి2170 ఆటో లో శనివారం మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్, భువనగిరి



కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ రమేష్ లు ఆటోను అడ్డగించి, ఆటోలోని కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ మాట్లడుతూ గురుకుల పాఠశాలల కో- ఆర్డినేటర్ రజని కి, రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి లు హాస్టల్ తనిఖీ చేస్తున్న సమయంలోనే హాస్టల్ సిబ్బంది అక్రమంగా కిరాణా వస్తువులను ఆటోలో తరలించే ప్రయత్నం చేసారని ఆయన ఆరోపించారు. ఆటోను ఆపి డ్రైవర్ ను అడుగుతున్న సమయంలో హాస్టల్ సిబ్బంది ధనుంజయ్ వచ్చి ఆర్డీవో అనుమతి తో పంపిస్తున్నామని చెప్పగా ఆర్డీవో కు ఫోన్ చేయగా నాకు సంబంధం లేదని చెప్పాడని వెంకటేష్ తెలిపారు. ఆటోను స్వాధీనం చేసుకుని పంచనామా చేయాలని పట్టణ ఎస్సై అరుణ్ కుమార్ కు పోన్ లో పిర్యాదు చేయగా, మాకు సంబంధం లేదని, కిరాణా వస్తువుల శాంపిల్స్ పుడ్ ఇన్స్పెక్టర్ ద్వారా గతంలోనే సేకరించినట్లు ఎస్సై అన్నట్లు వెంకటేష్ తెలిపారు. గురుకుల పాఠశాల రీజనల్ కో- ఆర్డినేటర్ రజని మేడంకు పోన్ చేయగా ఆమె స్పందించక స్పందించక పోవడంతో అట్టి కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించామని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే కిరాణా వస్తువులలో నాణ్యత లోపించినట్లు స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన అన్నారు. కిరాణా వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్ లో జరిగిన సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ ముగిసేవరకు ఆయన డిమాండ్ చేశారు. ఆహార భద్రతా అధికారులు శాంపిల్స్ సేకరించి, ల్యాబ్ కు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రశాంత్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.

# సెక్రటేరియట్ లో ఎలుకల బెడద

హైదరాబాద్, ఏప్రిల్ 19 (న్యూస్ పల్స్): తెలంగాణలో కొత్తగా నిర్మించిన సచివాలయంలో ఎలుకల సంచారం పెరిగిపోయింది. దీంతో అక్కడ పని చేసే అధికారులు? ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. వీటి నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.తెలంగాణ సచివాలయంలో ఎలుకలు సంచరిస్తున్నాయి. చైర్స్, టేబుళ్ళు,సోఫాలు కింద,బీరువాలు, ర్యాక్ లలో ఎలుకలు తిరుగుతున్నాయట...! దీంతో సెక్రటేరియట్ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీరువాలో, ర్యాకుల్లో ఉన్న ఫైల్స్ ను అవి ఎక్కడ కొరికి వేస్తాయోనని అధికారులు టెన్షన్ పడుతున్నారు. కొత్తగా నిర్మించిన భవనంలోకి ఎలుకలు ఎలా వస్తున్నాయో అర్థం గాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే వాటిని నివారించేందుకు పలు క్యాబిన్ లలో,గదుల్లో ఎలుకల బోన్ తో పాటు వాటిని చంపే మందును ఏర్పాటు చేశారు. బయటకు మాత్రం అద్దాల మేడలా ఆకట్టుకునే విధంగా ఉన్న..... లోపల మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు.ఇరుకైన గదులు,కొన్ని గదుల్లో వెంటిలేషన్ సమస్య,ఫైల్స్ ను భద్రపరిచేందుకు సరిపడా ర్యాక్స్ లెకోవడం వంటి సమస్యలు ఉన్నాయని సెక్రటేరియట్ సిబ్బంది అంటున్నారు. ఎటు చూసినా ఎలుకలే కనిపిస్తున్నాయి.ఫైళ్లను కోరుకుతాయని భయంగా ఉంది. కొత్తగా ర్యాక్స్ ఇవ్వడం లేదు. బీఆర్కే భవన్ నుంచి తెచ్చుకున్న బీరువాలోనే ఫైళ్ళను పెడుతున్నాం. అందులోకి కూడా ఎలుకలు దూరుతున్నాయి " అని జాయింట్ సెక్రెటరీ స్థాయి అధికారి ఒకరు సెక్రటేరియట్ పరిస్థితులను వివరించారు.మా ఛాంబర్ లో ఉదయం నుంచి మేం తిరిగి ఇంటికి వెళ్ళేంత వరకు ఎలుకలు అటు ఇటు తిరుగుతూ....చాలా సార్లు మా కాళ్ళ మధ్య నుంచి కూడా పోతుంటాయి. అవి ఎక్కడ కరుస్తాయో అని భయంగా ఉంటుంది " అని ఓ లేడీ సెక్షన్ ఆఫీసర్ తన ఆవేదన వ్యక్తం చేశారు. వీటి బెడతను తగ్గించేందుకు కొందరు ఉద్యోగులు తమ సొంత డబ్బుతో ఎలుకల బోన్లను తెచ్చుకొని తమ గదుల్లో,తమ ఛాంబర్ లో పెట్టుకున్నారట?!ప్రతి రోజూ అయిదారు ఎలుకలు బోనులో పడుతున్నాయి. ఈ సమస్య పైన ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ఉంఆ వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు " అంటూ సెక్రటేరియట్ మూడో అంతస్తులో పని చేసే ఓ అటెండేర్ వివరించారు. అద్దాల మేడ లాంటి కొత్త భవనంలోకి ఈ ఎలుకలు ఎలా వస్తున్నాయో అసలు అర్థం కావడం లేదని సెక్రటేరియట్ హౌస్ కీపింగ్ సిబ్బంది చెబుతున్నారు.

గత ఏడాది ఏప్రిల్ 30 తేదీన తెలంగాణ నూతన సచివాలయాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ భవనం నుంచే ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే సెక్రటేరియట్ నిర్మాణం మాత్రం ఇప్పటికీ పూర్తి అవ్వలేదు. గ్లోబ్ కింద నిర్మించిన 10,11,12 అంతస్తులో పనులు ఇంకా నడుస్తూనే ఉన్నాయి. దీంతో పాటు సచివాలయం బయట నిర్మించిన క్యాంటీన్ లో కిచెన్ నిర్మాణ పనులు కూడా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఎలుకుల బెడద సమస్య పై పలు మార్లు ప్రస్తుత ప్రభుత్వ పెద్దలకు వివరించినా.....నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులు వాపోతున్నారు. ఇలా ఉంటే తమ విధులకు ఆటంకం కలుగుతుందని,తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సెక్రటేరియట్ లో పని చేసే ఉద్యోగులు,ఇతర సిబ్బంది వేసుకుంటున్నారు.

# తునికాకు తుస్.?

**– టెండర్లు పిలిచేందుకు అధికారులు నిరాసక్తత**

**– మూడేళ్ళుగా ఆగిపోయిన వైనం**

**– ఉపాధి కోల్పోయిన పేదలు**

మల్హర్ రావు: పల్లె జనానికి ఆకుల రూపంలో కాసులు కురిపించే తునికాకు సేకరణపై నీలినీడలు కమ్ముకున్నాయి. టెండర్లకు గుత్తేదారులు ముందుకు రాకపోగా, బీడీలు చుట్టేందుకు ఆకులు పనికి రావని పారెస్ట్ అధికారులు మూడేళ్ళుగా తునికాకు సేకరణకు టెండర్లు పిలవడం లేదని తెలుస్తోంది. ఒకప్పుడు వేసవిలో తునికాకు సేకరణతో పేదలు మంచి ఆదాయం పొందేవారు. నాలుగు మాసాలపాటు ఉపాది లభించేది.ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరేది.

అలాంటి తునికాకు సేకరణ పూర్తిగా మరుగున పడడంతో పేదలు ఉపాది కొల్పయారు. మండలంలోని కొయ్యూర్ రేంజ్ పరిధిలో 14,170 హెక్టార్లు,దాదాపు 35 వేల ఎకరాల దట్టమైన అడవి విస్తరించింది.వీటి పరిధిలో తాడిచెర్ల, మల్లారం, కిసన్ రావు పల్లి, షాత్రజ్ పల్లి, పెద్దతూండ్ల,కొయ్యూర్, ఎడ్లపల్లి, రుద్రారం, వళ్లెంకుంట, శభాష్ నగర్ తదితర బిట్ పరిధిల్లో టెండర్లు పిలిచేవారు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి టెండర్లను చేజిక్కించుకొని ఊరూరా తునికాకు కల్లాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చాటింపు చేయించి ఆకు సేకరణకు పిలిచేవారు.

ప్రతియేటా వేసవిలో మార్చి, ఏప్రిల్,మే, జూన్ మాసాల్లో జోరుగా ఆకు సేకరణ జరిగేది.ఆకు సేకరణలో అత్యంత ప్రధాన పాత్ర గిరిజనులదే.వీరి నివాస తండాలు అడవులకు దగ్గరగా ఉండడంతో తెల్లవారుజామునే అడవికి చేరుకొని ఆకు సేకరణలో



నిమగ్నమైయ్యేవారు.

## 2021వరకు సేకరణ

కొయ్యూర్ రేంజ్ పరిధిలో 2021 వరకు తునికాకు సేకరణ జోరుగా సాగింది.

దీంతో గ్రామీణ ప్రాంత పేదలకు చేతినిండా పని దొరికేది.కానీ ప్రస్తుతం టెండర్లు పిలవడం లేదు.చివరగా 2021 టెండర్ల ద్వారా ఒక యూనిట్ ఆకు సేకరణ మాత్రమే జరిగినట్లుగా పారెస్ట్ అధికారులు చెబుతున్నారు.ఒక్కొక్క ఎస్బిలో 3లక్షల తునికాకు కట్టలు, ఒక కట్టలో 100 ఆకులు ఉంటాయని అధికారిక రికార్డులు చెబుతున్నాయి.ఒక చెట్టు ఆకు తెంపితే 5 నుంచి 8 కట్టలు లభిస్తుంది.ప్రస్తుతం ఒక తునికాకు కట్ట ధర మార్కెట్ లో రూ.7 పలుకుతోంది.ఒక మహిళ నిత్యం 100 కట్టల ఆకు సేకరణ చేయువచ్చని పలువురు పేర్కొంటున్నారు.

# మూడు పార్టీలు... బిగ్ ఫైట్

హైదరాబాద్: 3 ప్రధాన పార్టీలు.. 17 సీట్లు.. తెలంగాణలో టఫ్ ఫైట్ నడుస్తోంది. పరస్పర ఆరోపణలు, వాగ్దానాలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మళ్లీ సత్తా చాటాలని కాంగ్రెస్.. ఈసారి గెలిచి చూపిస్తామని బీఆర్ఎస్.. 10 సీట్లు పక్కా అంటూ బీజేపీ..ఇలా ఎవరికి వారు గెలుపుపై ధీమా ఉన్నారు.ప్రచార ఘట్టం తారస్థాయికి చేరుకుంది. కమలం పార్టీ కొత్త వ్యూహాన్ని రచిస్తే.. కారు పార్టీ స్పీడ్ పెంచింది. మళ్లీ అసెంబ్లీ రిజల్ట్ రిపీట్ చేయాలని అటు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జెండా ఎగరేసిన కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. 14 ఎంపీ సీట్లను కైవసం చేసుకుని బీఆర్ఎస్ ను భూస్థాపితం చేస్తామంటూ సవాల్ విసురుతోంది. ప్రచారాన్ని హోరెత్తించేందుకు కాంగ్రెస్ ప్రణాళికలు సిద్ధం చేసింది. శుక్రవారం నుంచి సీఎం రేవంత్ సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 50 సభలు, 15 రోడ్ షో లు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. మరోవైపు అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీలోనూ సీఎం రేవంత్ పాల్గొననున్నారు.మెదక్, వరంగల్, భువనగిరి, మహబూబ్ నగర్, మహబూబాబాద్ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమాలకు సీఎం రేవంత్ హాజరుకానున్నారు. అలాగే ఒక్కో లోక్ సభ నియోజకవర్గంలో కనీసం 3 చోట్ల సీఎం సభలు నిర్వహించేలా కాంగ్రెస్ వ్యూహ రచన చేస్తోంది.లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ కొత్త వ్యూహం రచించింది. ప్రతి అభ్యర్థి నామినేషన్ ను భారీ ఈవెంట్ లా ప్లాన్ చేస్తోంది. ఒక్కో అభ్యర్థి నామినేషన్ కు ఒక్కో జాతీయ నేత వచ్చేలా షెడ్యూల్ ప్రిపేర్ చేశారు. నామినేషన్ల కార్యక్రమాలకు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎంలకు తెలంగాణ బీజేపీ ఆహ్వానం పంపింది.సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. కిషన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరుకానున్నారు. 18న మెదక్ ఎంపీ స్థానానికి రఘునందన్ రావు బీజేపీ తరుపున నామినేషన్ వేయనున్నారు. దీనికి గోవా సీఎం ప్రమోద్ సావంత్ చీఫ్ గెస్ట్ గా హాజరుకానున్నారు. ఈ నెల 18న ఈటల రాజేందర్ మల్కాజ్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈటల నామినేషన్ కార్యక్రమానికి కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ ముఖ్య అతిథిగా రానున్నారు. అలాగే కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బండి సంజయ్ ఈ నెల 25న నామినేషన్ వేయనున్నారు. దీనికి గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కిషన్ రెడ్డి చీఫ్ గెస్టులుగా హాజరుకానున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. గురువారం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ నేతలు సమావేశం కానున్నారు. ప్రతిపక్ష పార్టీగా అవతరించిన తర్వాత తొలిసారి కేసీఆర్ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశం ద్వారా నేతలను పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం చేయనున్నారు.

తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని నిర్ణయించిన గులాబీ బాస్.. బస్సు యాత్ర రూట్ మ్యాప్ పై పార్టీ నేతలతో చర్చించనున్నారు. 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయబోతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు కేసీఆర్ ఈ సమావేశంలోనే బీ–ఫారాలు అందచేయనున్నారు.ఇక తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. ప్రజలకు వాగ్దానాలతో పాటు ఇతర పార్టీల విమర్శనాస్త్రాలు సంధించేందుకు ఎవరికి వారు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మరి తెలంగాణ ప్రజలు ఎవరికి జై కొడతారో చూడాలి.

# పెరిగిన ఈటల ఆస్తులు...!

హైదరాబాద్, ఏప్రిల్ 20: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేస్తున్నారు సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఈటల రాజేందర్. ఈమేరకు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా తన ఆస్తులకు సంబంధించిన అఫిడవిట్‌ను కూడా సమర్పించారు. ఇందులో తన ఆస్తులు రూ.54.01 కోట్లుగా పేర్కొన్నారు. రూ.20.43 కోట్ల అప్పులు ఉన్నట్లు తెలిపారు. తనపై 54 కేసులు ఉన్నట్లు వెల్లడించారు. తన భార్య జమున పేరిట 1.5 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నట్లు తెలిపారు. ఇక తన కుటుంబం పేరిట 72.25 ఎకరాల భూమి, పౌల్ట్రీ ఫాంలు, నివాస, వాణిజ్య భవనాలు ఉన్నట్లు వివరించారు.ఇక ఈటల రాజేందర్ ఆస్తులు గడిచిన ఐదు నెలల్లో రూ.7 లక్షలు పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంటే 2023 నవంబర్‌లో హుజూరా బాద్, గజ్వేల్ నుంచి ఈటల నామినేషన్ వేశారు.ఆ సమయంలో సమర్పిం చిన అఫిడవిట్‌లో తన ఆస్తులను 53.94 కోట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంపీగా నామినేషన్‌తోపాటు సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తి రూ.54.01గా పేర్కొన్నారు. అంటే ఐదు నెలల్లో రూ.7 లక్షల ఆదాయం పెరిగింది. ఇక కేసుల విషయానికి వస్తే అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40 కేసులు ఉన్నట్లు తెలుపగా, తాజాగా వాటి సంఖ్య 54కు పెరిగింది. స్థిరాస్తులు రూ.12.50 కోట్లు, చరాస్తులు రూ.16.74 లక్షలు ఉండగా, అప్పులు రూ.3.48 కోట్లుగా చూపించారు. తన భార్య పేరిట రూ.14.78 కోట్ల స్థిరాస్తులు, రూ.26.48కోట్ల చరాస్తులు ఉన్నట్లు తెలిపా రు. తన భార్య పేరిట రూ.15.51 కోట్ల అప్పులు ఉన్నట్లు వివరించారు.

# బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌ల్లో రెచ్చిపోతున్న ఆకతాయిలు

హైదరాబాద్: బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌ల్లో ఆకతాయిలు రెచ్చిపోయారు. వాణిజ్య సముదాయాల అద్దాలను ధ్వంసం చేశారు. ఆయా దుకాణాల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. కావాలనే కొందరు రాళ్లతో దాడి చేసి అద్దాలను ధ్వంసం చేస్తున్నారంటూ వారు అనుమానం వ్యక్తం చేశారు. నెల రోజులుగా జరుగుతున్న ఈ తతంగంపై పోలీసులు ఒకేసారి కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు.

గత నెల 20న రాత్రి 7 గంటల ప్రాంతంలో బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లోని బ్రూక్స్ బ్రదర్ స్టోర్ అద్దాలు ఒక్కసారిగా పగిలిపోయాయి. ఆ తర్వాత గంట వ్యవధిలో స్థానిక వాన్ హుస్సేన్ స్టోర్ అద్దాలు, ఆ పక్కనే ఉన్న వైట్ క్రో స్టోర్ అద్దాలు, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ 24 సెవన్ గ్రాసరీ స్టోర్‌కు సంబంధించిన అద్దాలు పగిలిపోయి గాజు ముక్కలు దుకాణాల్లో చిందరవందరగా పడిపోయాయి. దీంతో కొనుగోలుదారులు భయాందోళనకు గురయ్యారు. ఓ వ్యక్తికి స్వల్పంగా గాయమైంది. మరుసటి రోజు రాత్రి రోడ్‌నంబరు 2లోని ఆర్‌కే సినీప్లెక్స్(పీవీఆర్ మాల్)లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న అద్దాలను రాళ్లతో ధ్వంసం చేశారు. ఆ తర్వాత కూడా ఈ మాల్‌లో రెండుసార్లు ఇదే ఘటన చోటుచేసుకుంది.




ఈనెల 4న రాత్రి బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లోని సూర్య సిల్క్ టెక్స్ క్రియేషన్ స్టోర్ అద్దాలు, 5న రాత్రి స్థానిక అండర్ ఆర్మర్ స్టోర్‌లోని భారీ అద్దాలపైకి రాళ్లు దూసుకురావడంతో ముక్కలయ్యాయి. ఇలా పదికిపైగా సంఘటనలు జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలపై ఆయా స్టోర్ల మేనేజర్లు ఈనెల 16న బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల ఆధారంగా ఇప్పటివరకు 8 కేసులు నమోదు చేసిన పోలీసులు ఇప్పటికే ఇద్దరు క్యాబ్ డ్రైవర్లను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# పొన్నం దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయ్

**ఎవరికి ప్రజాదరణ ఉందో హు తేల్చుకుందాం?**

**ఇకనైనా పిచ్చి వాగుడు మానుకో?**

**నిన్ను చూసి నీ పార్టీ నాయకులు కూడా భయపడి దగ్గరకు రావడం లేదు?**

**కాంగ్రెస్ నేతలారా?. పొన్నంను మంచి డాక్టర్ కు చూపిస్తే బెటర్**

**బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ నేతలు**



గత కొద్దిరోజులుగా బీజేపీపైన, బండి సంజయ్ పైన మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ నాయకత్వం తీవ్రంగా స్పందించింది. ఇకనైనా పిచ్చి వాగుడు మానుకోవాలని హెచ్చరించింది. పొన్నం తీరును చూస్తే ఆయనకు మతి తప్పినట్లుందని, వెంటనే మంచి డాక్టర్ కు చూపించి ట్రీట్ మెంట్ ఇప్పించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించింది. పొన్నంకు దమ్ముంటే ఆయనే నేరుగా పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని సవాల్ విసిరింది. ప్రజల్లో ఎవరికి ఎక్కువ ఆదరణ తేలిపోతుందని పేర్కొంది.

ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ తరపున పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ డి.శంకర్, కార్పొరేటర్ రమణారెడ్డి తదితరులు కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణ రెడ్డి ప్రతాప రామకృష్ణ బుడుగు శోభ మీడియాతో మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ మా పార్టీపైన, బండి సంజయ్ పైన అవాకులు చవాకులు పేలుతున్నడు. మైక్ దొరికింది కదా.. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నడు.. మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాననే సోయి కూడా మర్చిపోయి బజారు మనిషిలా వాగుతున్నడు? చివరకు న్యాయ స్థానాలపైన కూడా ఆరోపణలు చేస్తున్నడు.. లిక్కర్ స్కాం నిందితుడు శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇయ్యగానే? కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చిందని అంటున్నడు? శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఇచ్చింది గౌరవ సుప్రీంకోర్టు? బెయిల్ కు, బాండ్స్ కు సంబంధమేంది? సుప్రీంకోర్టుపైనే అవినీతి ఆరోపణలు చేస్తున్నడంటే.. ఏమనాలి? వెంటనే గౌరవ సుప్రీం కోర్టు పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని నోటీసులు జారీ చేయాలని అభ్యర్థిస్తున్నా పొన్నం ను చూస్తే జాలేస్తోంది. ఏ సర్వే చూసినా బండి సంజయ్ గారు బంపర్ మెజారిటీతో గెలవబోతున్నడని తేలడంతో పొన్నంకు ఫ్రస్టేషన్ ఎక్కువైంది. అందుకే కరీంనగర్ నుండి అభ్యర్థి ఎవరో కూడా తేల్చలేకపోతున్నరు. ఘోరంగా కాంగ్రెస్ ఓడిపోతే మంత్రి పదవికే ఎసరొస్తుందనే భయం పట్టుకుంది. అందుకే పిచ్చి పట్టినట్లుగా సైకో లెక్క మాట్లాడుతున్నడు. కాంగ్రెస్ నేతలకు నా సూచన? "ఆయనకు మంచి డాక్టర్ తో ట్రీట్ మెంట్ ఇప్పించండని రాజకీయాల్లో ఉన్నప్పుడు ముఖ్యంగా మంత్రిగా ఉన్నప్పుడు చేసే వ్యాఖ్యలు ఆదర్శంగా, హుందాగా ఉంటే ప్రజల హర్షిస్తారు.. కానీ పొన్నం శ్రుతి మించి మీడియాలో హైలైట్ అయ్యేందుకు అడ్డగోలుగా ఎదుటి వారిపై ఆరోపణలు చేస్తూ సభ్యసమాజం అసహ్యించుకునేలా వ్యవహరిస్తున్నారు.. పొన్నం ప్రభాకర్ వద్దకు వెళ్ళాలంటే ఆ పార్టీ నేతలే భయపడుతున్నారు... చివరకు మీడియా వాళ్ళను కూడా తిడుతున్నాడు

పొన్నం ప్రభాకర్ ఇకనైనా బండి సంజయ్ పై అవాకులు చవాకులు మానుకోవాలి . ఆయనకు దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎంపీ గా పోటీ చేయాలి. అప్పుడు ప్రజలు ఎటువైపు వుంటారో, ఎవరికీ ప్రజాభిమానం వుందో తేలిపోతుందన్నారు.

# ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై ఏబీవీపీ దాడి

**– హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఘటన**

**– దాడిలో గాయపడిన జనరల్ సెక్రెటరీ కృప**

**– ఓటమిని జీర్ణించుకోలేకనే దాడులు : ఎస్ఎఫ్ఐ నాయకులు**

మియాపూర్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఫేర్వెల్ పార్టీలో మత విద్వేషకర పాటలు పెట్టొద్దని చెప్పినందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై ఏబీవీపీ మూకలు అతి కిరాతకంగా దాడి చేశారు. ఈ దాడిలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి కృపాతో పాటు 15 మంది విద్యార్థులు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



బాధిత విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగు రోజుల క్రితం జరిగిన ఫేర్వెల్ పార్టీలో మత విద్వేషకర పాటలు పాడుతున్న ఏబీవీపీ

# సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి

**– రోళ్ళపాడును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చాలి**

**– తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో**

**– మంత్రి తుమ్మలకు రైతులు వినతి**



ఇల్లందు: సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం లేదని, సత్వరమే చర్యలు తీసుకొని పూర్తి చేసి సాగు నీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను రైతులు కలిసి వినతిపత్రం సమర్పించారు.

గురువారం ఇల్లందులో ఓ కార్యక్రమానికి వచ్చిన మంత్రిని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ ఆధ్వర్యంలో రైతులు కలిసి తమ సమస్యలను ఎకరవుపెట్టారు. అనంతరం దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు రోళ్ళపాడ్‌కి అనుసంధానం చేయాలని, ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలని కోరారు. కాలువలు నిర్మాణం కోసం 2019 అవార్డు ప్రకటించిన భూములకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో భూసేకరణ అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదని మంత్రికి వివరించినట్టు తెలిపారు. గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందించాలని, రెండు దశాబ్దాలపైగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇల్లందు నియోజకవర్గం రోళ్లపాడ్‌ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చాలని, జూలూరుపాడు మండలం పాపకొల్లు గుట్టల వరకు ప్రధాన కాలువల నిర్మాణం చేసి రెండేండ్లు అవుతున్నా పనులు ముందుకు సాగటం లేదని అన్నారు. 2019లో ఏన్కూరు, కామేపల్లి భూసేకరణ అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదని, కాలువల పనులు ప్రారంభం కావడం లేదని, పాలేరు రిజర్వాయర్‌కు అనుసంధానం చేయాల్సిన సీతారామ ప్రాజెక్ట్ నత్తనడకన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సరైన నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు నరేంద్ర, బాలాజీ, వీరయ్య, గోపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం రంగులోకి మారిన డీడీ న్యూస్

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే డీడీ న్యూస్ కొత్త రూపం సంతరించుకుంది. డీడీ అని ఎరుపు రంగు లోగోను.. కాషాయ రంగులోకి మారుస్తూ డీడీ యాజమాన్యం ఏప్రిల్ 16న నిర్ణయించింది. తమ సోషల్ మీడియా పేజీలు సైతం కొత్త రూపాన్ని సంతరించుకున్నాయని డీడీ న్యూస్ ఓ ప్రకటనలో తెలిపింది.




"మునుపెన్నడూ లేని విధంగా వార్తల ప్రయాణానికి సిద్ధంగా ఉండండి. సరికొత్త DD వార్తలను మీ ముందుకు తెస్తాం. మాకు ధైర్యం ఉంది. వేగంపై కచ్చితత్వం, ఆరోపణలపై వాస్తవాలు, సంచలన నిజాలు ప్రజల ముందుకు తెస్తాం" అని డీడీ న్యూస్ ఓ పోస్ట్‌లో వెల్లడించింది.

**దూరదర్శన్ చరిత్ర**

దూరదర్శన్ 1959 సెప్టెంబర్ 15న ప్రారంభమైంది. 1965లో దూరదర్శన్ న్యూ ఢిల్లీ వార్తలను ప్రసారం చేసింది. 1975 నాటికి డీడీ సేవలను ముంబై, అమృత్‌సర్ సహా ఏడు నగరాలకు విస్తరించింది. 1976 ఏప్రిల్ 1న ఇది సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలోని ప్రత్యేక విభాగం కిందకు వచ్చింది. 1982లో దూరదర్శన్ నేషనల్ బ్రాడ్‌కాస్టర్ అయింది. 1982లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడంతో దూరదర్శన్ కలర్ వెర్షన్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఢిల్లీలో 1982 ఆసియా క్రీడలు కలర్ టెలికాస్ట్ జరిగింది. ప్రస్తుతం దూరదర్శన్ 6 జాతీయ ఛానెల్‌లు, 17 ప్రాంతీయ ఛానెల్‌లను కలిగి ఉంది. జాతీయ ఛానెల్‌లలో DD నేషనల్, ఇండియా, కిసాన్, స్పోర్ట్స్, ఉర్దూ, భారతి ఉన్నాయి. మరోవైపు DD అరుణ్‌ప్రభ, బంగ్లా, బీహార్, చందన, గిర్నార్, మధ్యప్రదేశ్, మలయాళం, నార్త్ ఈస్ట్, ఒడియా, పొధిగై, పంజాబీ, రాజస్థాన్, సహ్యగిరి, సప్తగిరి, ఉత్తర ప్రదేశ్, యాదగిరి, కాశీర్ అనే ప్రాంతీయ ఛానల్‌లను కలిగి ఉంది.

# ఓటుహక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**– ఓటు ప్రాముఖ్యతపై కళాజాత బృందంతో అవగాహన**

మల్హర్ రావు: ఓటుహక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలంటూ కళాజాత బృందాల ద్వారా ప్రభుత్వం ఓటుహక్కు ప్రాముఖ్యతపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథనిలోని గుంజపడుగు గ్రామంలో పెద్దపల్లి కళాజాత బృందం సభ్యులు సలేంద్ర రాజన్న యాదవ్,రాజనర్సు,ఉదునూరి పద్మ,కొండ్ర వెంకన్న,బుర్ర శంకర్,శ్రావణ్ తదితర కళాకారులు ఓటుహక్కు దాని ప్రాముఖ్యతపై అవగాహన నిర్వహించారు. నాయకులు ప్రలోభాలకు గురి చేస్తే తలొగ్గకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిలా సేవలందించే మంచి నాయకుడిని ఎన్నోకోవాలని ఆటపాటలతో వివరించారు.



# ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

గోవిందరావుపేట: ఎలక్షన్ కోడ్ నేపథ్యం లో మండలంలో గురువారం పసర ఎస్ ఐ ఏ కమలాకర్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.

పసర ఎస్సై కమలాకర్ తన సిబ్బందితో కలిసి ముమ్మ రంగా వాహన తనిఖీలు నిర్వహించటం జరిగింది.గ్రామ శివారు లో జాతీయ రహదారిపై ప్రతి వాహనంను అపి క్షుణ్ణంగా సోదాలు నిర్వహి స్తూ వాహన దారుల యొక్క వివరాలు తెలుసుకోవటం జరిగింది. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం సరఫరాను అడుకోవటనికి చర్యలు చేపట్టుతున్నామని ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ చెప్పటం జరిగింది.

# ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

- 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 24 గంటల పాటు ఫిర్యాదులకు అవకాశం
- గ్రామ స్థాయిలో సి - విజిల్ యాప్ పై అవగాహన కలిగివుండాలి
- ఎలాంటి ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు
- ఫ్రీ అండ్ ఫేర్ ఓటింగ్ లక్ష్యం
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 20: లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరు కార్యాలయపు సమావేశపు హాలులో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడిందనీ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందిని, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4 న ఓట్లు లెక్కింపు పక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తనా ఉల్లంఘన జరిగితే నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చనలని తెలిపారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు జారీ చేస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణకు నియమించిన టీములు నిరంతర పర్యవేక్షణ చేస్తాయని తెలిపారు. చెక్ పోస్ట్ లు వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు 50 వేల కంటే నగదు తీసుకెళ్తే తగిన ఆధారాలు చూపాలని, ఆధారాలు చూపకుంటే నగదు సీజ్ చేస్తామని, తదుపరి ఆధారాలు చూపిన పిదప విడుదల చేస్తామన్నారు. ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉన్నందున ఫిర్యాదు చేసేందుకు గ్రామ స్థాయిలో సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామ పంచాయతీలో సి - విజిల్ సంబంధించిన పోస్టర్లను ఏర్పాటుతో పాటు ఎంపిడివో అధికారులు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాలలో టీము విచారణ నిర్వహిస్తుందని, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లు నిరూపణ జరిగితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు పరిశీలన చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఆన్లైన్ ద్వారా కానీ దరఖాస్తు రూపంలో కానీ చేసుకోవాలని, నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. 3500 అప్లికేషన్స్ ఫామ్స్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు రావడం జరిగిందని ఎవరైనా ఉద్యోగులు తమ స్వంత జిల్లాకి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే వారికి ఒక రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయడం జరుగుతుందని 13వ తేదీన పోలింగ్ ఉన్నందున మే 3వ తేదీ నుండి వారం రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫామ్ 12 డి ద్వారా 85 సంవత్సరాల దాటిన వయో వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు ఓటు ఫర్ హోం ద్వారా అవకాశం కల్పించడం జరుగుతుందని ఫామ్ 12డి స్థానిక బిఎల్ఓ ల ద్వారా బిఎల్ఓ సూపర్వైజర్ల ద్వారా పొందవచ్చని తెలిపారు. జిల్లాలోని 317 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ ద్వారా అనుమతి పొంది ఒకే చోట ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో 14 పోలింగ్ కేంద్రాలను మరోచోటికి తరలించడం జరిగింది అని 3 పోలింగ్ స్టేషన్లకు పేర్లు మార్చడం జరిగిందని తెలిపారు.

అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో రెండవ విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు ఎఫ్.ఎస్.టీ టీం లను ఏర్పాటుచేసి మద్యం, నగదు, ఇతరత్రా వస్తువులు, రాజకీయ పార్టీల సమావేశాలు పై నిఘా ఉంచడం జరిగిందని ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ సీజ్ చేసిన డబ్బును ఇతరత్రా వస్తువులను గ్రీవెన్స్ కమిటీ టీము ద్వారా ఆధారాలను పరిశీలించి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సమస్యలను తెలుసుకోవడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న 2 వేల మందికి ఎన్నికల గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని, గత పార్లమెంట్ ఎన్నికల్లో 65 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని ఈ సారి ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని, ఓటింగ్ తక్కువ జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్వీప్ కార్యక్రమాలు, డిపిఆర్వో టీము ద్వారా కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా, నిక్కచ్చిగా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఓటింగ్ జరగడమే మన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

జగిత్యాల : నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం రోజున కోరుట్ల, కథలాపూర్ మండలాల్లోని మోహనరావుపేట , వెంకటాపూర్, ఏకిన్ పూర్ , సిరికొండ, దులూరు, బొమ్మేన గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అడనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

సూర్యాపేట: నేరేడుచర్ల మండలం చిల్లపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్...నలుగురి పిల్లలకు అస్వస్థత( వాంతులు) నేరేడుచెర్ల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలింపు ఉదయం ఆల్పాహారంలో భాగంగా భాగంగా ఇడ్లీ తీసుకోవడం వల్ల సంజన,ప్రణీత,లావణ్య,వసంత రాశి అనే బాలికలకు వాంతులు కావడం జరిగింది వీరందరూ 5వ తరగతి చదువుతున్న బాలికలు తల్లిదండ్రులు కు సమాచారం ఇవ్వడంతో ఇద్దరు బాలికను తల్లిదండ్రులు వచ్చి ఇంటికి తీసుక వెళ్లడం జరిగింది మిగిలిన బాలికలు నేరేడుచెర్ల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు బాలికలు చికిత్స నిమిత్తం కొలుకున్నారని డాక్టర్లు తెలిపారు మిగిలిన ఇద్దరను తల్లిదండ్రులు వచ్చి ఇంటికి తీసుకొని వెళ్లడం జరిగింది..

# కాంగ్రెస్ లో కనిపించని సోషల్ ఇంజనీరింగ్

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక అనేక సామాజికవర్గాలకు ఆగ్రహం తెప్పిస్తోంది. రిజర్వుడు సీట్లలోనూ సరైన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ఇక జనరల్ కేటగిరిలో రెడ్డి వర్గానికి దక్కినంత ప్రాధాన్యం ఇతర వర్గాలకు దక్కలేదు. ఫలితంగా దాదాపుగా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి పెరుగుతోంది. మాదిగలకూ ఒక్క సీటు కూడా ఇవ్వలేదని.. మోత్కుపల్లి నరసింహులు దీక్షకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ఇందులో మూడు ఎస్సీ రిజర్వుడు, రెండు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలు. మిగతా పన్నెండు జనరల్ నియోజకవర్గాలు. ఇప్పటి వరకూ జనరల్ నియోజకవర్గాల్లో ప్రకటించిన అభ్యర్థుల్లో మహబూబ్ నగర్ నుంచి వంశీచంద్ రెడ్డి, భువననగిరి నుంచి సామ కిరణ్ కుమార్ రెడ్డి, మల్కాజిగిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్ రెడ్డి, నిజామాబాద్ నుంచి తాటిపర్తి జీవన్ రెడ్డికి టిక్కెట్లు ప్రకటించారు. ఇంకా మూడు స్థానాలు పెండిగ్ లో ఉన్నాయి. అంటే పన్నెండు స్థానాల్లో మూడు మాత్రమే ఇతురలకు ఇచ్చి ఆరింటిలో రెడ్డి సామాజికవర్గ అభ్యర్థులను పెట్టారు. సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, మెదక్ నుంచి నీలం మధు, జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్ మాత్రమే ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులు. పెండింగ్ లో ఉన్న మూడు స్థానాల్లో ఖమ్మం స్థానానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి పేరును ఖరారు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. కరీంనగర్‌కు వెలమ వర్గ అభ్యర్థి.. హైదరాబాద్ సీటుకు ముస్లిం అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. అంటే జనరల్ కోటా పన్నెండు సీట్లలో ఏడు రెడ్డి వర్గానికి మూడు బీసీలకు కేటాయిస్తున్నారు. ఒకటి వెలమ, ఒకటి ముస్లింలకు కేటాయిస్తున్నారు. రిజర్వుడు సీట్ల సంగతి పక్కన పెడితే బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో నిలబెట్టుకోలేకపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో జనరల్ సీట్లలో సగం ఇస్తామన్నారు. చివరికి సగంలో సగం కూడా ఇవ్వలేకపోతున్నారు. సహజంగానే బీసీ వర్గాల్లో ఇది అసంతృప్తి కలిగిస్తుంది. అలాగే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన వర్గాలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారు. ఖమ్మం నియోజకవర్గం సంప్రదాయంగా కమ్మ సామాజికవర్గానికి కేటాయిస్తారు. అయితే ఈ సారి అక్కడ రెడ్డి వర్గానికి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో ఆ సామాజికర్గం కూడా కాంగ్రెస్ అండగా నిలబడింది. మరో వైపు బీఆర్ఎస్ తరపున నామా నాగేశ్వరరావు పోటీ చేస్తున్నారు. ఆ వర్గం అంతా ఆయనకు పని చేస్తే.. ఖమ్మంలో కాంగ్రెస్ కు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఎస్సీలకు మూడు స్థానాలు రిజర్వ్ అయ్యాయి. ఈ మూడింటిలోనూ రెండు మాల వర్గానికి ఒకటి బైండ్ల వర్గానికి కేటాయించారు. మాదిగలకు ఒక్క సీటు కేటాయించలేదని కాంగ్రెస్ లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. మల్లు రవికి నాగర్‌కర్నూల్ , గడ్డం వంశీకి పెద్దపల్లి ఖరారు చేశారు. వీరిద్దరూ మాల సామాజిక వర్గానికి చెందినవారు. వరంగ్ల కు కడియం కావ్యను ఖరారు చేశారు. ఆమె తండ్రి కడియం శ్రీహరి మాదిగ ఉపకులం అయిన బైండ్ల వర్గానికి చెందిన వారు. కావ్య ఓ ముస్లింను పెళ్లి చేసుకున్నారు. దీంతో ఆమె మాదిగవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తారని ఆ వర్గం వారు కూడా అనుకోవడం లేదు. ఫలితంగా మాదిగ నేతల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఓట్ల శాతంలో అధికంగా ఉన్నా, జనాభా ప్రాతిపదికగా తమ మాదిగ వర్గానికి టికెట్లు కేటాయించక పోవడంతో కాంగ్రెస్ పార్టీలోని మాదిగ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాల కావడం వల్లే మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఆ పార్టీలోని కొందరు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో మాదిగ ఓటర్లు అధికంగా ఉన్నా, మాలవర్గాల నేతలకు కాంగ్రెస్ టికెట్లు కేటాయించడంపై మాదిగలు మండిపడుతున్నారు. పార్లమెంట్ టికెట్ల కేటాయింపులో తమ మాదిగ వర్గానికి జరిగిన అన్యాయంపై మాదిగ దండోరా, మాదిగ ప్రజాసంఘాల జేఏసీ, మాదిగ హక్కుల పోరాట సమితి, మాదిగ రాజకీయ పోరాట వేదిక సంఘాల ప్రతినిధులు పోరుబాట పట్టారు. ఢిల్లీలో గతంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా ఉన్న మందా జగన్నాథం రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ మాదిగలకు జరిగిన అన్యాయంతో మందా జగన్నాథం కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీఎస్పీ పార్టీలో చేరి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించు కున్నారు. మోత్కుపల్లి నరసింహులు గురువారం దీక్ష చేయాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణలోని మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో బీజేపీ టికెట్లు ఇద్దరు మాదిగలకు, మాల ఉపకులమైన ఒక నేతకాని వర్గానికి కేటాయించింది. బీఆర్ఎస్ పార్టీ ఎస్సీల్లోని రెండు వర్గాల నేతలకు టికెట్లు కేటాయించి, సమన్యాయం చేసింది. మూడు స్థానాల్లో ఇద్దరు మాదిగ, ఒకరు మాల సామాజికవర్గం నుంచి అభ్యర్థిని ఎంపిక చేశారు. మాదిగ వర్గానికి చెందిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ వరంగల్ లోక్ సభకు గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ప్రకటించారు. పెద్దపల్లి నుంచి మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు గులాబీ బాస్ టికెట్ ఇచ్చారు. మాదిగల్ని ఆకట్టుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. ఎస్సీ వర్గీకరణ చేస్తామంటున్నారు. మందకృష్ణ మాదిగ.. కాంగ్రెస్ పై మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో మాదిగల ఓట్లన్నీ.. విపక్షాలకు వెళ్లిపోయాలా చేయడం ఆ పార్టీకి ఇబ్బందికరంగానే ఉంది. ఒక్క మాదిగలే కాదు.. బీసీ వర్గాలకూ సముచిత ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఇబ్బందికరమే. రెడ్డి వర్గం ఓట్లన్నీ వస్తే గెలిచేస్తారా అన్న సందేహాలు వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయాల మత్తులో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చే ఫలితాలు కనువిప్పు అయ్యే అవకాశం ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మేడిగడ్డకు రిపేర్లు.. బ్యారేజీ పునరుద్ధరణకు ఎల్అండ్‌టీ ఓకే?

కరీంనగర్, ఏప్రిల్ 20 : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలోని మూడు పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కాఫర్ డ్యాం కట్టేందుకు నిర్మాణ సంస్థ ముందుకొచ్చినట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్ దగ్గర మూడు పిల్లర్లపై కాఫర్ డ్యామ్‌ను ఎల్అండ్‌టీ సంస్థ నిర్మించబోతున్నది. మరమ్మతులకు అయ్యే ఖర్చు అంతా తామే భరిస్తామని నిర్మాణ సంస్థ ముందుకువచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం వరదలు వచ్చేలోపు మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్‌లోని 19, 20, 21 పిల్లర్ల దగ్గర కాఫర్ డ్యామ్‌ను సైతం ఎల్అండ్‌టీ సంస్థ నిర్మించనున్నట్లు తెలుస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్‌లో మూడు పిల్లర్లు కుంగిపోయాయి. అయితే, మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపై అప్పటి ప్రతిపక్షం, ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఆరోపణలు చేసింది. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు నేతలంతా కౌంటరిచ్చారు. పిల్లర్ల కుంగుబాటును రెండునెలల్లో సరి చేసి నీళ్లివ్వొచ్చని స్పష్టం చేశారు. పిల్లర్లు కుంగినా.. కాఫర్ డ్యామ్ నిర్మించి.. నీటిని ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేడిగడ్డ విషయంలో పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరమే నిర్మాణంపై దృష్టి సారిస్తామని స్పష్టం చేసింది. ప్రస్తుతం మేడిగడ్డ వద్ద పంపింగ్‌ను నిలిపివేయడంతో ఎండకాలంలో నీటి కొరత తీవ్రమైంది. పంటలు ఎండిపోవడంతో పాటు మంచినీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలోనే ఎల్అండ్‌టీ పునరుద్ధరణకు ముందుకు రావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయిమేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ, కాఫర్ డ్యామ్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలని అంతకు ముందు ఎల్అండ్‌టీ సంస్థ పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్‌తోనే బ్యారేజీని నిర్మించామని.. అందులో లోపాలకు తాము బాధ్యులం కామని సంస్థ చెప్పింది. అయితే, మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు చేపట్టాల్సింది నిర్మాణ సంస్థనేనని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఎల్అండ్‌టీ సంస్థ దిగివచ్చి పునరుద్ధరణ పనులు చేపడుతామని ముందుకువచ్చినట్లు తెలుస్తున్నది.

# నేరగాళ్లపై ఈడీ ఉక్కుపాదం

## 10 ఏళ్ల కాలంలో లక్ష కోట్ల ఆస్తులు జప్తు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు జోరు చూపిస్తున్నారు. సోదాలు, అరెస్టులు, తనిఖీల పేరుతో అడ్డన్నదే లేకుండా ఆర్థిక నేరగాళ్లపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఇటీవల ఢిల్లీ మద్యం కుంభకోణంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం ద్వారా సంచలనం సృష్టించిన ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు.. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను చెరసాలకు పంపి పెను ప్రకంపనలకు నాంది పలికారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఒక ముఖ్యమంత్రిని జైల్లో వేసిన ఘనతను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు లిఖించారుఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల జోరు గత పది సంవత్సరాల నుంచి పెరిగింది. సోదాలు, అరెస్టుల సంఖ్య తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పోల్చి చూస్తే భారతీయ జనతా పార్టీ పరిపాలనలోనే దేశవ్యాప్తంగా 86 రెట్లు ఎక్కువగా ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సోదాలు జరిపారు. అరెస్టులు కూడా 24 రేట్లు అధికంగా చోటుచేసుకున్నాయి. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2024 వరకు గణాంకాలను పరిశీలిస్తే.. మనీ లాండరింగ్ కేసులను కట్టడి చేసేందుకు తాము ఈ చర్యలు తీసుకున్నామని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు వెల్లడించారు. ప్రతిపక్షాలు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల పై విమర్శలు చేస్తున్నప్పటికీ.. వారు చట్టం ప్రకారం నడుచుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ సమర్థిస్తోంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో 1, 797 కేసులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నమోదు చేశారు.. భారతీయ జనతా పార్టీ పరిపాలనా కాలంలో ఆ సంఖ్య 5,155 కు చేరుకుంది. అంటే దాదాపు కేసుల నమోదులో మూడు రెట్ల వృద్ధి నమోదయింది. సోదాల విషయంలో ఏకంగా 86 రెట్ల వృద్ధి నమోదయింది. 2014 నుంచి 24 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 7,264 సోదాలను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నిర్వహించారు. అంతకుముందు సోదాల సంఖ్య 84 మాత్రమే ఉండడం విశేషం. 2005లో ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చినప్పటికీ.. 2014 నుంచి శిక్ష పడటం మొదలైంది. ఇప్పటివరకు 63 మంది దోషులుగా తేలారు. నరేంద్ర మోడీ పరిపాలన కాలంలో 755 మందిని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు అరెస్టు చేశారు. 1,21,618 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. యూపీఏ హయాంలో 29 అరెస్టులు జరిగాయి. జప్తు చేసిన ఆస్తుల మొత్తం 5,086.43 కోట్లు మాత్రమే. అంటే బిజెపి హయాంలో అరెస్టులు 26 రెట్లు, ఆస్తుల జప్తులు 24 రెట్లు పెరిగాయి. ఇక స్థిర, చర ఆస్తుల జప్తునకు సంబంధించి 10 సంవత్సరాలలో 1971 ఉత్తర్వులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు జారీ చేశారు. యూపీఏ హయాంలో ఆ సంఖ్య కేవలం 311 గా ఉంది. గత పదేళ్లలో చార్జ్ షీట్ల సంఖ్య 12 రెట్లు పెరిగింది.. యూపీఏ హయాంలో 102 చార్జ్ షీట్లు మాత్రమే దాఖలయ్యాయి. బిజెపి హయాంలో ఏకంగా 1,281 చార్జ్ షీట్లు నమోదయ్యాయి. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ నేరాల కింద 15,710.96 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు న్యాయస్థానం నుంచి ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు అనుమతి పొందారు. మొత్తం జప్తు చేసిన ఆస్తుల్లో తిరిగి 16,404.19 కోట్ల ఆస్తులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తిరిగి వెనక్కి ఇచ్చేశారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద నగదును జప్తు చేసే అధికారం ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు ఉంది. 10 సంవత్సరాలలో 2,310 కోట్ల విలువైన భారత, విదేశీ కరెన్సీని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన కాలంలో కేవలం 43 లక్షలు మాత్రమే నగదు జప్తు చేశారు. 2014 నుంచి 24 మధ్యకాలంలో మన దేశాన్ని వదిలి వెళ్లిపోయిన నిందితులను పట్టుకునేందుకు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు 24 ఇంటర్ పోల్ సంస్థ ద్వారా రెడ్ నోటీసులు జారీ చేశారు. 43 మంది నిందితులను అప్పగించాలని కోరుతూ వివిధ దేశాలకు లేఖలు రాశారు. అయితే ఇటువంటి చర్యలు కాంగ్రెస్ పార్టీ పరిపాలన సమయంలో తీసుకోలేదు. ఆర్థిక నేరాలకు సంబంధించి అభియోగాలు ఎదుర్కొంటున్న నలుగురు నిందితులను మన దేశానికి రప్పించడంలో ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు విజయవంతమయ్యారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, సంజయ్ బండారి కి వ్యతిరేకంగా ఇలాంటి ఉత్తర్వులను సాధించడంలో ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం విజయం సాధించింది.

# బూడిద లారీలను నియంత్రించండి

**- ఇల్లంద గ్రామస్థుల అందోళన**

వరంగల్: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో డస్ట్ లారీలతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖమ్మం రహదారిపై గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. బూడిద రవాణా లారీలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గత కొన్ని రోజులుగా వందలాది లారీలలో రామగుండం నుండి ఖమ్మం వైపు బొగ్గు బూడిద తరలిస్తున్నారు. ఈ క్రమంలో సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపవడం వల్ల ఆ బూడిద జాతీయ రహదారిపై పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్ధన్నపేట మండలం ఇల్లంద జాతీయ రహదారిపై గ్రామస్తులు ఆందోళన చేశారు బొగ్గు బూడిద కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని.. వాహనాలు వేగానికి బూడిద కళ్ళల్లో పడి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి బొగ్గు బూడిద రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తుల ఆందోళనలతో సుమారు గంటన్నర పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులకు సర్దు చెప్పి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# పొట్టెల్" టీజర్ అద్భుతంగా వుంది



ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. సినిమాని తొలి రోజు చూడాలని ఎదురుచూస్తున్నాను
: టీజర్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా
బ్లాక్ బస్టర్ మేకర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేసిన యువ చంద్ర కృష్ణ, సాహిత్ మోత్ఖూరి, ఔమోం ఎంటర్టైన్మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ "పొట్టెల్" చిత్ర టీజర్

దర్శకుడు సాహిత్ మోత్ఖూరి తన మూడవ ప్రాజెక్ట్ పొట్టెల్ లో యువ చంద్ర కృష్ణ ప్రధాన పాత్రలో అనన్య నాగెళ్ల మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఔమోం ఎంటర్టైన్మెంట్స్పై నిశాంక్ రెడ్డి కుడితి మరియు ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్పై సురేష్ కుమార్ సడిగే నిర్మించిన ఈ చిత్రం ఆకర్షణీయమైన పోస్టర్ లు మరియు చార్ట్బస్టర్ పాటలతో తగినంత బజ్ని సృష్టించింది. ఈరోజు ఈ సినిమా టీజర్ ని విడుదల చేశారు మేకర్స్. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా టీజర్ ను విడుదల చేశారు.

టీజర్ సినిమా బ్యాక్ డ్రాప్ పై ఒక ఐడియా ని ఇస్తుంది. కుల వివక్ష ఉన్న మారుమూల తెలంగాణ గ్రామంలో యువ చంద్ర కృష్ణ తన కుమార్తెకు విద్య ద్వారా మంచి జీవితాన్ని అందించాలని కోరుకునే బాధ్యతగల భర్త మరియు తండ్రిగా కనిపిస్తాడు. పవిత్రమైన గొర్రె తప్పిపోయినప్పుడు గ్రామస్థులు అతనిపై దాడి చేయడంతో పరిస్థితులు మరింత క్లిష్టం గా మారుతాయి.

మంచి సందేశం ఉన్న ఒక ఆసక్తికరమైన కథను ఎంచుకున్న సాహిత్ మోత్ఖూరి దానిని ఆకర్షణీయంగా రూపొందించారు. అద్భుతమైన పెర్ఫార్మన్స్ లు మరియు సాంకేతిక నైపుణ్యంతో టీజర్ మొదటి నుండి చివరి వరకు గొప్పగా ఉంది.

యువ చంద్ర కృష్ణ అమాయకంగా, పాత్రకు తగినట్లుగా కనిపించారు. అతని భార్యగా అనన్య నాగళ్లకు ముఖ్యమైన పాత్ర లో కనిపించింది. అజయ్, పటేల్ గా నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రను పోషించాడు,చివరిలో అతని పోతురాజు గెటప్ ప్రధాన హైలైట్ లలో ఒకటి గా నిలిచింది. ప్రతి పాత్రను చక్కగా తీర్చిదిద్దినట్టు ఈ టీజర్ లో కనిపిస్తుంది.

మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ సినిమా గ్రాఫ్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకు వెళ్ళింది. శేఖర్ చంద్ర స్కోర్ కథనానికి ఇంటెన్సిటీని సమకూర్చింది. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రాన్ని చూడాలనే ఆసక్తిని టీజర్ మరింత పెంచింది.

టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. సాహిత్ తో నాలుగేళ్ళుగా పరిచయం. ఈ కథ ఫోన్ లో చెప్పాడు. మొదటి రోజు నుంచి చాలా కాన్ఫిడెంట్ గా వున్నాడు. పొట్టెల్ టీజర్ చూస్తున్నపుడు.. ఇలాంటి కంటెంట్ మలయాళం సినిమాలో ఎక్కువగా చూస్తుంటాం. తెలుగులో ఇలాంటి సినిమాలు రావట్లేదని అనుకుంటాం. ఇలాంటి సినిమాలు చాలా తక్కువ వస్తుంటాయి. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని అనుకుంటున్నాను. చిన్న, రూరల్ సినిమాలని ప్రోత్సహించండి. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్. యువ చంద్ర కృష్ణ, అజయ్, జీవన్, నోయల్, ప్రియాంక, అనన్య అందరికీ ఆల్ ది బెస్ట్. సాహిత్ ఇది రెండో సినిమా. తన మొదటి సినిమా బంధం రేగడ్ నాకు చాలా ఇష్టం. . పొట్టెల్ టీజర్ చూసినప్పుడు తన అనుకున్న కథ తెరపైకి అద్భుతంగా తీసుకొచ్చారని అనిపించింది. అజయ్ గారి లుక్ టెర్రిఫిక్ గా వుంది. టీజర్ అందరినీ టీజ్ చేసిందని భావిస్తున్నాను. ఈ సినిమాని మొదటి రోజు చూడాలని ఎదురుచూస్తున్నాను. ఇది మీ అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు

హీరో యువ చంద్ర కృష్ణ మాట్లాడుతూ.. మా సినిమా ఈవెంట్ కి సందీప్ అన్న రావడం చాలా ఆనందాన్ని, బలాన్ని ఇచ్చింది. పొట్టెల్ మన మట్టికథ. మనకి దగ్గరగా వుండే సినిమా ఇది. స్క్రీన్ ప్లే లోని మ్యాజిక్ ప్రేక్షకులని అబ్బురపరుస్తుంది. మంచి ఎమోషన్ తో కూడుకున్న పక్కా కమర్షియల్ తెలుగు సినిమా ఇది. ఇందులో గంగా పాత్ర చేశాను. ఆ పాత్ర మనలో ఒకడిగా వుంటుంది. ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంది. ఫ్యామిలీ ఆడియన్స్ కి ఈ సినిమా మరింతగా హత్తుకుంటుంది. గొప్ప స్ఫూర్తిని ఇచ్చే సినిమా ఇది. శేఖర్ చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. అజయ్ అన్నని మరో లుక్ లో చూస్తారు. సాహిత్ వన్ మ్యాన్ షో ఇది చాలా హార్డ్ వర్క్ చేశారు. నిర్మాతలు చాలా ప్రేమించి ఈ సినిమా చేశారు. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు.

అనన్య నాగళ్ల మాట్లాడుతూ.. మీ అందరి స్పంధన చూస్తుంటే టీజర్ పెద్ద హిట్ అని అర్ధమౌతోంది. సందీప్ రెడ్డి వంగా గారు మా టీం అందరికీ పెద్ద ఎనర్జీ ఇచ్చారు. దర్శకుడు సాహిత్ చెప్పిన దాని కంటే వందరెట్లు అద్భుతంగా వుంది టీజర్. ఇంత మంచి సినిమా ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. మా కెరీర్ లో ఇది ది బెస్ట్ సినిమా అవుతుంది.' అన్నారు.

దర్శకుడు సాహిత్ మోత్ఖురి మాట్లాడుతూ..సందీప్ అన్న టీజర్ లాంచ్ చేయడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమాకి మొదటి నుంచి సపోర్ట్ చేస్తున్న ప్రణయ్, సందీప్ అన్నకి థాంక్స్. పొట్టెల్ ఎమోషనల్ రైడ్ కి తీసుకెళుతుంది. టీజర్ స్నీక్ పీక్ మాత్రమే. ఈ సినిమా విషయంలో మేమంతా చాలా గర్వంగా ఫీలౌతున్నాం. నిర్మాతలు చాలా గొప్పగా సపోర్ట్ చేశారు ఈ సినిమాలో నటించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు' తెలిపారు.

అజయ్ మాట్లాడుతూ.. సాహిత్ చాలా అద్భుతమైన కథ చెప్పాడు. దాని కంటే అద్భుతంగా తీశాడు. టీంలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మంచి ఎమోషన్స్ తో వున్న కమర్షియల్ సినిమా ఇది.

సాహిత్ పెద్ద దర్శకుడు అవుతాడు. ఇప్పటువరకూ నేను చేసిన పాత్రల్లో ఇది ది బెస్ట్ రోల్, సందీప్ గారు రావడం వలన టీజర్ రీచ్ మరో స్థాయికి వెళ్ళింది" అన్నారు.

నిర్మాత నిశాంక్ మాట్లాడుతూ.. ఈ వేడుకకు సందీప్ అన్న రావడం వెయ్యి ఏనుగుల బలం ఇచ్చింది. టీజర్ లాంచ్ చేసిన సందీప్ అన్నకి థాంక్స్. సురేష్ అన్నతో కలిసి ఈ సినిమా చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయన నుంచి చాలా విలువైన విషయాలు నేర్చుకున్నాను. సాహిత్ నన్ను నిర్మాతని చేశాడు. చాలా గొప్ప సినిమా తీశాడు. మీ అందరికీ గుర్తుండిపోతుంది. అజయ్ అన్న అద్భుతంగా నటించారు. యువ చాలా మంచి హీరో అవుతాడు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది మట్టి నుంచి పుట్టిన కథ. ఈ సినిమాకి మీ అందరి ఆదరణ వుంటుందని ఆశిస్తున్నాను.

నిర్మాత సురేష్ కుమార్ మాట్లాడుతూ.. టీజర్ లాంచ్ చేసిన సందీప్ అన్నకి థాంక్స్. ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. పొట్టెల్ సినిమా వెనుక సాహిత్ కృషి వుంది. తను లేకపోతే సినిమా లేదు. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్ అందరూ అద్భుతంగా నటించారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది. శేఖర్ చంద్ర నేపథ్య సంగీతం అదరగొట్టారు. తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది"అన్నారు. చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

తారాగణం: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ మరియు ఇతరులు.

# సిద్ధాంతాలు, విలువలు పాటించి సినిమాలు తీస్తాను : దర్శకుడు శేఖర్ కమ్ముల

నేషనల్అవార్డ్ విన్నర్ దర్శకుడు శేఖర్ కమ్ముల 2007 లో వచ్చిన సినిమా హ్యాపీడేస్. ఈ సినిమా అప్పట్లో విమర్శకుల ప్రశంసలను కూడా పొందింది. అంతా కొత్తవారితో తీసిన ఆ సినిమాను మరలా ఏప్రిల్ 19 న రి రిలీజ్ చేస్తున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల 2000లో డాలర్ డ్రీమ్స్ చిత్రంతో దర్శకుడు గా వెలుగులోకి వచ్చారు. ఆ తరవాత హ్యాపీ డేస్ నుంచి లవ్ స్టోరీ వరకు పలు సినిమాలు చేశారు. ఆయన సినిమా అంటే ఓ బ్రాండ్. మంచి విలువలతో సినిమాలు చేస్తున్న ఆయన దర్శకుడిగా 24 ఏళ్ళు పూర్తి చేసుకుని 25 ఏట ప్రవేశించిన సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల పలు విషయాలను మీడియాతో సంభాషించారు. హ్యాపీడేస్ అనగానే మెమొరీస్ గుర్తుకు వస్తాయి.

మరలా రీ రిలీజ్ కు మీకు గుర్తుకు వచ్చిన సంఘటనలు వున్నాయా?
ఇన్నేళ్ళు అయినా మళ్ళీ మళ్ళీ కాలేజీకి రావాలి. మళ్ళీ మళ్ళీ సినిమా చూడాలి అనిపించేలా ఆ సినిమా వుంటుంది. సంగీతం కూడా అంత బాగుంటుంది. ఏదైనా ఔట్ డేట్ అవుతుందేమోనని నేను మొన్ననే మరలా చూశాను. కానీ చాలా ఫ్రెష్ గా వుంది. రీరిలీజ్ కూడా యూత్ కు ఓ పండుగలా వుంటుందనిపించింది. టైసన్ పాత్ర చాలా మేజిక్ గా వుంటుంది.

హ్యాపీడేస్ సీక్వెల్ గా ఏదైనా అనుకున్నారా.?
నాకు అనిపించింది. కానీ కథ ఫామ్ కాలేదు.

అప్పటికీ ఇప్పటికీ కాలంలో మార్పులు వచ్చాయి కదా? ఏదైనా కొత్త ఆలోచన వచ్చిందా? హ్యాపీడేస్ సినిమా చేస్తున్నప్పుడు నా గ్రాడ్యుయేషన్ పూర్తయి పదేళ్ళు అయింది. కానీ ఇప్పటికీ చూసినా కరెక్టే అనిపించేలా వుంది. స్టూడెంట్ బ్యాక్ గ్రౌండ్ అప్పటి పరిస్థితులరీత్యా కుదిరాయి. అయితే నేడు టెక్నాలజీ మారింది. సెల్ ఫోన్స్ ప్రతి స్టూడెంట్ చేతిలో వున్నాయి. కోవిడ్, గ్లోబలైజేషన్ వంటి పరిస్థితుల తర్వాత ఆలోచన విధానం తప్పకుండా మారుతుంది. టెక్నాలజీపరంగా ఇప్పుడు స్టూడెంట్స్ ఎవరి లోకంలో వారు వున్నారు.

ట్రెండ్ కు తగినట్లు కథ రాసుకోవచ్చుగదా?
ఇంకా అనుకోలేదు.

25 సంవత్సరాల జర్నీ చూసుకుంటే ఏమనిపిస్తుంది?
సినిమా చేసి సక్సెస్ అవ్వాలనుకోవడం, నిలబడడం చూస్తే చాలా గర్వంగా వుంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నా విలువలకు తగినట్లు సినిమా తీయడం గొప్పగా అనిపిస్తుంది. నేను ఏ సినిమా చేసినా విలువలు, సిద్ధాంతాలు, చెడు చెప్పకూడదు అనే ఫార్మెట్ లో పోతాను. నెగిటివ్ సంఘటనలు చాలా బెటర్ గా చూపించవచ్చు అనిపిస్తుంది. నేను పేరు, డబ్బు కోసం సినిమా రంగానికి రాలేదు. అలా అని సినిమాలూ తీయలేదు. అదే నాకు గర్వంగా వుంది. ఇప్పుడు సినిమా రంగంలో పోకడ చాలా హార్ష్ గా వుంది.

మీ కెరీర్ మీకు చాలా స్లోగా అనిపించిందా?
నాకు అలా అనిపించలేదు. నేను సినిమా చేసే పద్ధతి, నా సినిమాలే మాట్లాడతాయి. కాపీ కొట్టే కథలు నేను చేయను. కంటెంట్ పరంగా బాగా చెప్పాలనుకుంటాను. చెప్పేది సూటిగా వుంటుంది. మనసులో ఆలోచన రావడం అది కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది. అలా కాకుండా తొందరగా చేయాలనుకోను. అలా చేస్తే గడిబిడి అయిపోతాం.

ఈరోజుల్లో హిట్ రాగానే దర్శకులు ఛాలా ముందుంటున్నారు?
నేను ఏ సినిమా చేసినా ఈ కథ అవసరమా? అని ఆలోచించి చేస్తాను. మేకింగ్ పరంగాచాలా ఫాస్ట్ గా వుంటాను. కానీ థింకింగ్ పరంగా స్లోగా వుంటాను.

ఏషియన్ బేనర్ తో మీ జర్నీ చాలా కంఫర్ట్ గా వుందనిపిస్తుంది. అలా అయ్యేవారు దొరకడం కష్టం మీరేమంటారు?
నాకు వారితో జర్నీ అలా మొదలైంది. ఫ్రీడం, నమ్మకం అనేది ఇరువురి మధ్య వుండాలి. అది కూడా మంచి పరిణామమే.

ధనుష్, నాగార్జున గారితో పెద్ద సినిమా చేస్తున్నారు? మీ నుంచి ఏ స్థాయిలో సినిమాను ఆశించవచ్చు?
పెద్ద స్కేల్ సినిమా. పెద్ద ఐడియాతో వుండే సినిమా గా వుంటుంది. ముందుగా చెప్పకూడదు. కానీ నాగార్జున, ధనుష్ అనే వారు కథకు యాప్ట్ అని చేస్తున్నా. ఫిలాసఫీలో ఇంట్రెస్టింగ్ టాపిక్ వుంటుంది.

దర్శకుడికి ఎత్తు పల్లాలు వుండడం మామూలే. మీ నుంచి నోస్ చెప్పాలంటే ఏం చెబుతారు.
నా సినిమాలో కల్ట్ బ్యాక్ డ్రాప్ కనిపిస్తుంది. పని, పాపులారిటీ మనం చేసే విధా?నంతో వస్తాయి. మనీపరంగా ఆలోచించకుండా చేయడమే నా తత్వం. అదే నాకు గొప్పగా అనిపిస్తుంది.

లీడర్ కు సీక్వెల్ వుంటుందా?
నాకు తీయాలని మైండ్ లో వుంది. కానీ సమయం కుదరడంలేదు. చేస్తే తప్పకుండా మరలా రానా తోనే చేస్తా.

అప్పట్లో ఆ సినిమాలో లక్ష కోట్లు అవినీతి అంటే చాలా ఎక్కవు అని అన్నారు. కానీ ఇప్పుడు మరింత దిగజారిపోయాయి. ఒక పర్సన్ గురించి చెప్పాలంటే అంతకంటే ఎక్కువగా చెప్పాలి. ఇవన్నీ కుదరాలంటే కాస్త సమయం పడుతుంది.

రాజకీయాలు పాడైపోయినప్పుడు సినిమా తీయడానికి మరింత సబ్జెక్ట్ లు ఉంటాయి కదా?
లీడర్ లో ఏమి చేసినా చివరికి రియలైజ్ అవుతాడు. కానీ ఇప్పుడు ఏది చెప్పాలన్నా దానికి సొల్యూషన్ లాజిక్ గా చెప్పాలి. అందుకు చాలా టైం పడుతుంది. ఏదైనా సమస్య చెబితే దాని పరిష్కారం కూడా చెప్పగలగాలి. కథలు రాయవచ్చు. కానీ మంచితనం సొల్యూషన్ అనేది చాలా కష్టంగా మారింది. మంచే గెలుస్తుంది. చెడు ఓడిపోతుంది. అనేది ప్రాక్టికల్ గా చెప్పాలి.

ఏదైనా కొత్తవారితో చేయడం అనేది కూడా కథ ప్రకారమే.. ఇప్పుడు చేయబోయే కుబేర సినిమా కూడా ఈ పాత్రకు ఇతనే వుండాలి. అని రాసుకున్నదే. లీడర్ సినిమా రానాతోనే చేయాలి. కొత్తవారితో చేయాలని ట్రై చేస్తే దెబ్బతింటాం.

నేషనల్ అవార్డు అందుకున్నారు. మరలా రీచ్ అయ్యే ఆలోచన వుందా?
అలా అనుకోలేదు. నేను కాంప్రమైజ్ కాకుండా సినిమా తీస్తున్నాను. అందుకే నేను హ్యాపీగా వున్నాను. ప్రజలు ఇచ్చే అవార్డే గొప్పది. అవార్డు అనేది సడెన్ గా వస్తుంటాయి. మనకంటే బెటర్ గా సినిమాలు నేషనల్ లెవల్ లో వుంటున్నాయి. వాటినీ అంగీకరించాలి. ఏడాది ఏడాదికి జాతీయ స్థాయిలో అంచనాలు మారుతుంటాయి. కంటెంట్ పరంగా మంచిది తీసుకుని చేయడమే మన పని.

నేడు పాన్ఇండియా లెవల్లో సినిమా వస్తున్నాయి. దీనిపై మీరేమంటారు?
కథ పరంగా మన నేటివిటీకి తగినట్లు చెప్పగలగాలి. కోవిడ్ తర్వాత పాన్ ఇండియా లెవల్ మారింది.

# సూపర్ హీరో తేజ సజ్జా, "మిరాయ్" టైటిల్ గ్లింప్స్ విడుదల

సూపర్ హీరో తేజ సజ్జా, కార్తీక్ ఘట్టంనేని, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సూపర్ యోధ చిత్రం అబ్బురపరిచే "మిరాయ్" టైటిల్ గ్లింప్స్ రామానాయుడు స్టూడియోలో డి. సురేష్ బాబు లాంఛ్ చేశారు. 2025 ఏప్రిల్ 18న థియేట్రికల్ రిలీజ్(3డి లో) టాలీవుడ్ లో విజయవంతమైన ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తమ ప్రొడక్షన్ నెం. 36ని ప్రకటించింది, ఇందులో సూపర్ హీరో తేజ సజ్జ సూపర్ యోధ పాత్రను పోషిస్తున్నారు. ప్రతిభావంతులైన దర్శకుడు కార్తీక్ ఘట్టంనేని దర్శకత్వం లో అభిరుచి ఉన్న నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు ఒక గ్లింప్స్ గురువారంనాడు రామానాయుడు స్టూడియోలో డి. సురేష్ బాబు విడుదల చేశారు.

ఈ చిత్రానికి ఫ్యూచర్ అనే అర్థం వచ్చేలా "మిరాయ్" అనే టైటిల్ పెట్టారు. టైటిల్ లోగో జపనీస్ ఫాంట్ లో రూపొందించబడింది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో తేజ సజ్జ సూపర్ యోధా లుక్ లో చేతిలో యో (స్టాఫ్ స్టిక్)తో, బద్దలయ్యే అగ్నిపర్వతం పైన ఉగ్రంగా నిలబడి ఉన్నట్లు కనిపిస్తోంది. బ్యాక్ గ్రౌండ్ లో, మనం గ్రహణాన్ని గమనించవచ్చు. ఈ గ్లింప్స్ సినిమా నేపథ్యాన్ని తెలిపేలా ఉంది. ఇది అశోక రాజు మరియు అతని 9 రహస్యాల ఆధారంగా రూపొందించబడింది. కళింగ యుద్ధం అశోకుని చరిత్రలో చెడ్డ గుర్తుగా మిగిలిపోయింది. ఆ పశ్చాత్తాపంలోనే దైవ రహస్యం వెల్లడైంది. అంటే మనిషిని దైవంగా మార్చే 9 గ్రంథాల అపారమైన జ్ఞానం. తరతరాలుగా వారిని రక్షించేందుకు 9 మంది యోధులను నియమించారు. అటువంటి జ్ఞానానికి గ్రహణం చేరుకుంటుంది. అప్పుడు గ్రహణాన్ని ఆపడానికి ఒక జన్మ పుడుతుంది. తరతరాలుగా ఇది అనివార్యమైన మహా యుద్ధం అంటూ బుద్ధ సన్యాసి నుండి వచ్చిన కథనం మనల్ని కట్టిపడేస్తుంది. ఇంతకు ముందు చూడని విజువల్ వండర్ లా ఈ చిత్రం ఉండబోతుంది అన్నట్టు తెలుస్తుంది

ప్రీ-ప్రొడక్షన్, ప్రొడక్షన్ మరియు పోస్ట్-ప్రొడక్షన్ పై కార్తీక్ ఘట్టంనేనికి ఉన్న గ్రిప్ ఏంటో గ్లింప్స్ లో స్పష్టంగా కనిపిస్తుంది. కథకు హిస్టారిక్ టచ్ ఉన్నప్పటికీ, అది ఎంగేజింగ్ గా చెప్పారు. అశోకుడి 9వ రహస్యానికి గ్రహణం రాకుండా ఆపడానికి వచ్చిన సూపర్ యోధగా తేజ సజ్జ ఎంట్రీ అద్భుతంగా ఉంది.తను కర్రసాము మరియు ఇతర పోరాటాలలో రాణించాడు. సూపర్ యోధాగా సరిగ్గా నప్పుతూ అద్భుతమైన ప్రదర్శనతో ముందుకు వచ్చాడు. కథానాయికగా నటించిన రితికా నాయక్ కు మంచి పాత్ర లభించినట్టు తెలుస్తుంది కార్తీక్ ఘట్టంనేని సినిమాటోగ్రఫీలో తన నైపుణ్యాన్ని చూపించి ప్రతి ఫ్రేమ్ డైమండ్ లా చూపించాడు. గౌర హరి తన అద్భుతమైన స్కోర్ తో కథనాన్ని మరింత ఇంటరెస్టింగ్ గా తీసుకువెళ్లాడు. వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా చాలా క్వాలిటీగా ఉంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ విలువలు ప్రపంచ స్థాయికి తక్కువ కాకుండా ఉన్నాయి, ఒక అంతర్జాతీయ సినిమా చూస్తున్న అనుభూతిని పొందుతాము. మిరాయ్ గ్లింప్స్ అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటుంది మరియు తదుపరి అప్డేట్ ల కోసం ఆసక్తిగా ఎదురుచూసేలా చేసింది.

కార్తీక్ ఘట్టంనేని స్క్రీన్ ప్లే రాయగా మణిబాబు కరణం డైలాగ్స్ రాశారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర తంగాల కాగా, సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల. కృతి ప్రసాద్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ కాగా, సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

గ్లింప్స్ ద్వారా నిర్మాతలు మిరాయ్ ను తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ మరియు చైనీస్ భాషల్లో ఏప్రిల్ 18న వేసవిలో 2ఆ మరియు 3ఆ వెర్షన్ లలో సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

అనంతరం దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ, మిరాయ్ అనేది అశోకుని కాలంలో రహస్యమైన ఓ శాసనం. దాన్ని కొందరు కాపాడుతుంటారు. ఇది సినిమా విడుదలయ్యాక మరింత బాగా అర్థమవుతుంది. ఈ కథ కోసం చాలా నేర్చుకుని నేను సినిమా చేస్తున్నా. హనుమాన్ కు ముందే ఈ సినిమా కథను తేజ కు చెప్పాను. పదేళు ్ళగా తనతో జర్నీ చేస్తున్నా. ఇదొక అద్భుతమైన సినిమాగా మలచబోతున్నాను అని అన్నారు.

చిత్ర నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ మాట్లాడుతూ, కార్తీక్ తో జర్నీ చాలా బాగుంది. తనకు ఓ విజన్ వుంది. ఈ సినిమాలో ప్రతి పైసా వెండితెరపై కనులపండువలా వుంటుంది. పాన్ వరల్డ్ గా సినిమాను చేయనున్నాం. తేజ సజ్జకు ముందు రికార్డ్ లను బద్దలు కొట్టే సినిమా మిరాయ్ వుంటుంది అని చెప్పారు.

డి. సురేష్ బాబు మాట్లాడుతూ, విశ్వసాద్, కార్తీక్, తేజ ముగ్గురి డ్రీమ్ ఈ సినిమాతో నెరవేరుతుంది. సంగీత దర్శకుడు గౌరి సంగీతం చాలా నైస్ గా వుంది. అందరూ కలిసి వండరల్ ఫుల్ సినిమాను అందిస్తున్నారని గ్లింప్స్ చూస్తే తెలుస్తుంది అని అన్నారు.

తేజ సజ్జ మాట్లాడుతూ, హనుమాన్ తర్వాత రిలాక్స్ అయిపోయావా..అని చాలా మంది అడుగుతున్నారు. కానీ ప్రదీదీ జాగ్రత్తగా స్టెప్ వేయాలని తీసుకున్న నిర్ణయం ఈ సినిమా. ముందు సినిమాలు ఒక ఐడియాతో చేశాం. ఈ సినిమా అయితే మాకున్న వనరులతో పెద్ద సినిమాగా చేయబోతున్నాం. ముందుగా గ్లింప్స్ విడుదలయింది. నన్ను యోధునిగా కార్తీక్ చూపించబోతున్నాడు. తనతో పదేళ్ళ జర్నీ వుంది. ఆయన విజన్ చాలా గొప్పగా వుంటుంది. విశ్వప్రసాద్ గారితో సినిమా చేయడం మరింత ఆనందంగా వుంది. ఇదే రామానాయుడు స్టూడియో నా కెరీర్ మొదలయింది. ఈరోజు ఇక్కడే గ్లిమ్స్ను విడుదల చేయడం మరింత ఆనందంగా వుంది. ఆరునెలల క్రితమే ఈ సినిమాను మొదలు పెట్టాం. వచ్చే ఏడాది విడుదలనాడు గుడ్ ఫ్రైడే. నాకూ అందరికీ గుడ్ ఫ్రైడ్ అవుతుందని ఆశిస్తున్నాను అని చెప్పారు.

నందిని రెడ్డి మాట్లాడుతూ, తేజ చాలా టాలెంటెడ్. సురేష్ బాబుగారి దగ్గర స్రిప్ట్, చిరంజీవిగారి దగ్గర కథను ఎలా సెలక్ట్ చేసుకోవాలో నేర్చుకున్నాడు. తనలోని గొప్ప క్వాలిటీతో మంచి సినిమాలు చేస్తున్నాడు. ఓ బేబీ నుంచి హనుమాన్ వరకు గమనిస్తున్నా తను సెల్ఫ్ మేడ్ స్టార్ అని అన్నారు.

అద్భుతం దర్శకుడు. మల్లిక్ రామ్ మాట్లాడుతూ, గ్లింప్స్ లో ప్రతీ షాట్ డిజైన్ బాగా చేశారు. తేజ మొదటి నుంచి కథల ఎంపికలో చాలా కేర్ తో చేస్తున్నాడు. విశ్వప్రసాద్ గారికి, గౌరవ్ హరి, నాగేంద్ర కలిసి అద్భుతమైన వండర్ ఇవ్వబోతున్నాను. హనుమాన్ త్వాత తేజ ఏ సినిమా చేయాలనుకుంటున్నప్పుడు కరెక్ట్ గా ఈ సినిమా కుదిరింది అని చెప్పారు. క్రిష్ణ చైతన్య మాట్లాడుతూ, హరి గౌర ఫెంటాస్టిక్ మ్యూజిక్ ఇచ్చాడు. మిరాయ్ అద్భతమైన సినిమా అవుతుంది అన్నారు.

బేబీ నిర్మాత ఎస్.కె.ఎన్. మాట్లాడుతూ, మిరాయ్ సినిమా తేజకూ, విశ్వప్రసాద్ గారికి కలికితురాయిలా మిగులుతుంది. గ్లింప్స్ చూస్తే గర్వంగా అనిపించింది. తెలుగు సినిమా మరో మెట్టు ఎక్కింది. టాప్ స్టార్స్ ఇలాంటి సినిమాలు చేయడం మామూలే. అప్ కమింగ్ హీరో ఇలాంటి కథతో చేయడం విశేషం. విశ్వప్రసాద్ గారి తపన ప్రతి ఫ్రేమ్ లో కనిపిస్తుంది. క్వాలిటీకి ?రపాధాన్యత ఇస్తారు. ఈ సినిమాను ఇంటర్ నేషనల్ స్థాయికి విశ్వప్రసాద్ తీసుకెళతారని తేజ చెప్పారు. గ్లింప్స్ విజువల్ పోయెట్రీ లా వుంది. ఈ సినిమాతో తేజ మరింత పెద్ద హీరోగా ఎదగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ, గ్లింప్స్ చూస్తే చాలా ఆనందంగా వుంది. తేజ హార్డ్ వర్క్ ను ఏడేళ్ళ నుంచి నేను చూస్తూనే వున్నాను. మిరాయ్ సినిమా మరింత స్థాయి పెరుగుతుందని భావిస్తున్నాను అన్నారు.

శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ, గ్లింప్స్ చూస్తే నెక్ట్స్ లెవెల్ లో వుంది. తేజ ఎంట్రీకి గౌరవ్ ఇచ్చిన ఆర్.ఆర్. బూజ్ బమ్స్ వచ్చేలా చేసింది. అన్నారు.

సాహు గారపాటి మాట్లాడుతూ, తేజ గ్రో అవడం చాలా ఆనందంగా వుంది. గ్లింప్స్ చూస్తే హాలీవుడ్ సినిమా చూసినట్లుంది. అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు.

మరో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, విశ్వప్రసాద్ ప్రసాద్ గారి విజన్ ఇందులో కనిపించింది. నందిని గారు అన్నట్లు తేజ టాలెంటెడ్ పర్సన్. వరల్డ్ స్టయిల్ లో ఈ మూవీ వుంది.

వివేక్ కూచి భొట్ల మాట్లాడుతూ, ఓ బేబీ అప్పుడు తేజ. నాతో పది కోట్ల సినిమా వుందని చెప్పాడు. అలా జాంబిరెడ్డి చేశాడు. హనుమాన్ తో వందకోట్ల క్లబ్ లో చేరుకున్నారు. ఇక ఈ సినిమా పాన్ ఇండియా లెవల్లో కార్తీక్, విశ్వప్రసాద్ గారు తీసుకెలుతున్నారు. పాన్ ఇండియాలో పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

ఆర్ట్.డైరెక్టర్ నాగేంద్ర తెలుపుతూ, పీపుల్స్ మీడియాలో ఇంతకుముందు సినిమాలు చేశాను. ఈ సినిమా చాలా ఎంటర్ టైన్ చేస్తుంది.సంగీత దర్శకుడు గౌరవ హరి మాట్లాడుతూ, హనుమాన్ కు పని చేశాను. మరలా ఈ సినిమాలో సంగీత పరంగా కొత్త డోర్ ఓపెన్ చేస్తుంది అన్నారు.

తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జా, రితికా నాయక్

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**